APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 16- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 362 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



సింగరేణిలో ఘనంగా
**స్వాతంత్ర్య వేడుకలు**
2 లో..

**రిపోర్టర్లు కావలెను**
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్



# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకం ఎగురేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త**

:సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట,రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం.రైతులు, మహిళలు, యువతభవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీన వర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత,

మిగతా 2వ పేజీలో..



## నీటి వాటాల విషయంలో రాజీలేదు

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతో హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పలకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం

**హైదరాబాద్ :**

కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడబోమని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే

మిగతా 2వ పేజీలో..

---

## రెండేళ్ల పాలనలో అప్పులు.. పన్నులు

### రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట- నీలగిరివార్త :**

మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్‌లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100సర్వీస్ టాక్స్‌ను 200లు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400నుంచి వన్ పర్సంటేజ్‌కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్

మిగతా 2వ పేజీలో..



## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ,కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ రాజకీయాల్ని మరోసారి వేడెక్కించిన జూబ్లీహిల్స్‌ఉపఎన్నిక?

- మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ సర్వే నివేదిక
- రేవంత్‌ను మించిన కేసీఆర్ పాపులారిటీ?
- జూబ్లీహిల్స్ ఎన్నిక బీఆర్ఎస్‌కే ఆధిక్యం?
- కేసీఆర్ వర్సెస్ రేవంత్ ఎవరి పాలన బెటర్?
- రేవంత్ రెడ్డి పాలనపై తీవ్రస్థాయిలో అసంతృప్తి?
- పోటీచేసున్న అభ్యర్థులపై ప్రజల అభిప్రాయం?



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణ రాజకీయాలను మరోసారి వేడెక్కించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ స్థానాన్ని దక్కించుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి.

**మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ సర్వే నివేదిక**

ఈ నేపథ్యంలో మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వే సంచలన విషయాలను బయటపెట్టింది. సర్వే ప్రకారం, బీఆర్ఎస్‌కి 44.91% మద్దతు లభించగా, కాంగ్రెస్‌కి 37.33% మద్దతు లభించింది.బీజేపీ కేవలం 0.55% ఓట్లతో వెనుకబడింది. ఇంకా 13.02% మంది తమ అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఈ ఫలితాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్రమైన పోటీని సూచిస్తున్నాయి.అయితే అంతిమంగా బీఆర్ఎస్‌కే ఆధిక్యం లభించింది.

**కేసీఆర్, రేవంత్ ఎవరి పాలన బెటర్?**

ఏ ముఖ్యమంత్రి పాలన బాగుందని అడిగిన ప్రశ్నకు సర్వే ప్రకారం, బీఆర్ఎస్‌కి 44.91% మద్దతు లభించగా, కాంగ్రెస్‌కి 37.33% మద్దతు లభించింది. బీజేపీ కేవలం 0.55% ఓట్లతో వెనుకబడింది. ఇంకా 13.02% మంది ఓటర్లు తమ అబిప్రా యాన్ని వెల్లడించలేదు. ఈ ఫలితాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్రమైన పోటీని సూచిస్తున్నాయి. అయితే అంతిమంగా బీఆర్ఎస్ కే ఆధిక్యం లభించింది.

**రేవంత్ రెడ్డి పాలనపై అసంతృప్తి**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నట్లు సర్వే వెల్లడించింది.కేవలం 28.40% మంది మాత్రమే ఆయన పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల అమలులో జాప్యం, జూబ్లీహిల్స్‌లో నెలకొన్న తాగునీరు, విద్యుత్ కోతలు, రోడ్ల సమస్యలు ప్రజల అసంతృప్తికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

**పోటీ అభ్యర్థులపై ప్రజల అభిప్రాయం**

బీఆర్ఎస్ తరపున పోటీ చేయనున్న దివంగత ఎమ్మెల్యే భార్య మాగంటి సునీతమ్మకు ప్రజల మద్దతు ఉంది. ఆమెకు 46.60% మద్దతు లభించింది.సానుభూతి, స్థానికంగా ఆమె కుటుంబానికి ఉన్న పట్టు ఇందుకు కారణాలు. కాంగ్రెస్ తరపున

మిగతా 2వ పేజీలో..




# దేశ ప్రగతికి సింగరేణి పునరంకితం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** సింగరేణి సంస్థ దేశ, రాష్ట్ర అవసరాలకు తగినంత బొగ్గును, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తూ పలు వ్యాపార విస్తరణ చర్యల ద్వారా దేశ, రాష్ట్ర ప్రగతికి తన వంతు సహకారం అందిస్తుందని, దీని కోసం కార్మికులు అధికారులు తమ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వర్తించాలని సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, చీఫ్ విజిలెన్స్ అధికారి బి వెంకన్న పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ వేదికగా జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి తనసందేశం ఇచ్చారు. సింగరేణి సంస్థ నేడు బొగ్గు విపణిలో పోటీని ఎదుర్కొంటోందని, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడంతో పాటు వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేస్తూ వినియోగదారులు సింగరేణి నుంచి చేజారా కుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. షిఫ్ట్ సమయంలో పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ, యంత్ర సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ, ఉత్పత్తి ఖర్చును తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం సుభాని, మార్కెటింగ్ శాఖాధిపతి తాడబోయిన శ్రీనివాస్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




# తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం

- బస్సు డ్రైవర్ సహా ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం
- రోడ్డుపై తెగి పడిన బస్సు డ్రైవర్ తల!
- ప్రమాదం ధాటికి బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

నేటి ఉదయం 5.30 గంటల ప్రాంతంలో మాచారం బ్రిడ్జిపై ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి వస్తున్న వోల్వో బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌సహా ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బస్సులో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. కడప నుంచి హైదరాబాద్‌కు 35 మంది ప్రయాణికులతో వోల్వో ట్రావెల్స్ బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం ధాటికి బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. బస్సు లారీలోకి దూసుకెళ్లడంతో డ్రైవర్ తల తెగి లారీపై పడింది. డ్రైవర్ వెనక కూర్చున్న ఇద్దరు మహిళలు కూడా మరణించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బస్సు ముందు భాగం తీవ్రంగా దెబ్బతినడంతో అతి కష్టంపై మృతదేహాలను వెలికితీశారు. మృతులను కూకట్‌పల్లికి చెందిన లక్ష్మీదేవి(65), ఆమె కోడలు రాధిక (45)గా గుర్తించారు. కుటుంబ సమేతంగా కడపలో ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరిలో సుమారు 10 మంది పరిస్థితి విషమంగా ఉంది. బస్సు, లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో జాతీయ రహదారి 44పై భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు వాహనాలను ప్రొక్లెయిన్‌తో జరిపి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# సరోగసీ దందాలో మరో ఇద్దరి అరెస్టు

- మాదాపూర్‌లో అక్రమ సరోగసీ, ఎగ్ ట్రేడింగ్‌లో తల్లీ కొడుకు అరెస్టు.
- పేద మహిళలతో ఒప్పందాలు చేసి డబ్బు సంపాదన

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**



సృష్టి ఫర్టిలిటీ సెంటర్ అక్రమాలు వెలుగుచూసిన క్రమంలో అలాంటి మరిన్ని ఫెర్టిలిటీ సెంటర్లు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తు న్నాయి బయటపడుతున్నాయి. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ఫెర్టిలిటీ కేంద్రాలకు చెందిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి తెలిపిన వివరాల మేరకు మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు అందిన సమా చారం మేరకు పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెడ్డుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. వారు ఫర్టిలిటీ ఆసుపత్రుల తో ఒప్పందాలు చేసుకుని ఇతర రాష్ట్రాల నుంచి మహిళలను రప్పించి వారికి తమ రాష్ట్రాల నుంచి మహిళలను రప్పించి వారికి తమ ఇంట్లోనే ఆశ్రయమిచ్చి వారి ద్వారా సరోగసీ వ్యాపారం చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు సమాచారం. సంతానం కోసం వచ్చే ధనవంతుల నుంచి, సరోగసీ ఆసుపత్రుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసేవారని డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకుని తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తు న్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. లక్ష్మి రెడ్డి మహా రాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నా రు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు సమాచారం. సంతానం కోసం వచ్చే ధనవంతుల నుంచి, సరోగసీ ఆసుపత్రుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసేవారని డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకుని తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తు న్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. లక్ష్మి రెడ్డి మహా రాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

# సింగరేణిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**





సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం వేదికగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ పాల్గొన్నారు. ఎస్పిసి స్కౌట్స్ కలర్ పార్టీ సిబ్బంది గౌరవవందనంతో స్వాగతం పలికాగా ఛైర్మన్‌మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయము నందు డైరక్టర్ కె.వేంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మైదానంలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది,కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు,స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మేనేజింగ్‌డైరక్టర్ ఎన్.బలరాం మాట్లాడుతూ అందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరులకు, త్యాగధనులకు ఈ సందర్భంగా మనందరి తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాను అని అన్నారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని వ్యవసాయం,పరిశ్రమలు, విద్య, వైద్యం, అంతరిక్ష పరిశోధనలు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో ఉన్నతిని సాధించాం అని అన్నారు. ఒకప్పుడు ప్రతీ విషయంలోనూ ఇతర దేశాలపై ఆధారపడిన మనం ఇప్పుడు దాదాపు పూర్తిస్థాయిలో స్వావలంబన, స్వయం సమృద్ధి సాధించగలిగాం అని ఇప్పుడు ప్రపంచంలో అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు. నేడు మన భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడిందని ఇది మనందరికీ ఎంతో గర్వకారణం అని అన్నారు. త్వరలోనే మన భారతదేశం అన్ని రంగాలలో కూడా ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి ఎదగాలని అందుకు భారతీయులుగా మన వంతు కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని తెలియజేసారు. 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తుందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును అందించడమే కాక మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం తగినంత బొగ్గును సరఫరా చేయటం జరుగుతుందని 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, మరో 245.5 మెగా వాట్ల సోలార్ విద్యుత్‌ను కూడా అందించడం జరుగుతుందని చెప్పారు. అయితే సింగరేణి సంస్థను మరింత పటిష్టపరచడం కోసం, దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించడం కోసం మన కంపెనీ తన వంతుగా బొగ్గు ఉత్పత్తిని అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని,థర్మల్ విద్యుత్‌ను 3,000 మెగావాట్లకు, సోలార్ విద్యుత్ ను 5,000 మెగావాట్లకు పెంచాలని ప్రణాళికలు రూపొందించడం జరిగినది అని, ఇంతే కాకుండా నేటి ఆధునిక కాలంలో అత్యంత అవసరమై ఉన్న కీలక ఖనిజాల రంగంలోకి కూడా సింగరేణి సంస్థ ప్రవేశించాలని త్వరలోనే పలు రకాల కీలక ఖనిజాల అన్వేషణలోనూ, ఉత్పత్తిలోనూ స్వయంగా కానీ, జాయింట్ వెంచర్ కంపెనీల ద్వారా గానీ ప్రవేశించనున్నదని తెలియజేస్తున్నాను అన్నారు. ఈవిధంగా సింగరేణి సంస్థ రాష్ట్ర దేశ అభివృద్ధికి పునరంకితమై పని చేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంధర్భముగా సింగరేణి లోని 11 ఏరియాల నుండి ఎంపిక చేసిన 13 మంది ఉత్తమ ఉద్యోగులైనా ఎం.మురళి, ట్రామర్, కేటికే-1 ఇంక్లయిన్, భూపాల పల్లి ఏరియా, కే.కృష్ణ, ఈపి ఆపరేటర్,ఓసి-2, ఆర్‌జి ఏరియా, ఎన్.మల్లేష్, మల్టీ జాబ్ వర్కర్, అడ్రియాల ప్రాజెక్ట్, అడ్రియాల (ఏఎల్‌పి) ఏరియా, జే.లక్ష్మయ్య, ఈపి ఆపరేటర్, ఓసిపి-3, ఆర్‌జి-2 ఏరియా, ఆర్.లక్ష్మీనారాయణ, ఈపి ఆపరేటర్, జిడికే-సిఎం, ఆర్‌జి-ఏరియా, రామ్‌కిషన్, ఈపి హెల్పర్/గ్రీసర్, గోలేటి సిహెచ్‌పి, బెల్లంపల్లి ఏరియా, పి.అంకులు, కోల్ కట్టర్, కాశిపేట్ 1 ఇంక్లయిన్ మందమర్రి ఏరియా, ఏ.మధుసూదన్ రావు, ఫోర్మన్ (మెకానికల్) డిహెచ్, ఎస్ఆర్‌పి-3 3ఏ ఇంక్లయిన్ శ్రీరాంపూర్ ఏరియా, ఏ.ఆంజనేయులు, ఈపి ఆపరేటర్, పికేఓసి- మణుగూరు ఏరియా, బి.సీతారాములు, ఫిట్టర్, కేఓసి, ఇల్లందు ఏరియా,బి.కుమార కృష్ణ, టెండల్, పివికే-5ఇంక్లయిన్,కొత్తగూడెం ఏరియా, జే.పర్సయ్య, సీనియర్ ఆసిస్టంట్, ఎస్‌టిపిపి, జి.వెంకట రావు, సీనియర్ లా ఆఫీసర్, లా డిపార్ట్మెంట్, హైదరాబాద్ లను సన్మానించారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ఐ.ఆర్.ఎస్, విశిష్ఠ అతిథులుగా కొత్తగూడెం శాశనసభ్యులు కునంనేనిసాంబశివరావు, డైరక్టర్(ఈఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వి సూర్యనారాయణ, డైరక్టర్ (పిపి) కె.వేంకటేశ్వర్లు, సింగరేణి డైర క్టర్ (పా) గౌతమ్‌పొట్రు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి)జనరల్ సెక్రటరీ కే.రాజ్‌కుమార్, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మిపతిగౌడ్, కార్పొరేట్‌పరిధిలోని వివిధశాఖల జనర మేనేజర్లు, అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్‌పిసి సిబ్బంధి, ఉద్యోగులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్‌కు కనీస అవగాహన లేదు

మొదటిపేజీ తరువాయి..

తిరంగా' ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని మండిపడ్డారు. ప్రధాని మోదీవచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రెండేళ్ల పాలనలో అప్పులు.. పన్నులు

మొదటిపేజీ తరువాయి..

టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# నీటి వాటాల విషయంలో రాజీలేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చిచెప్పారు. 4 కోట్లప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరికైనా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు.

## వేడెక్కించిన జూబ్లీహిల్స్‌ఉపఎన్నిక?

మొదటిపేజీ తరువాయి..

మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు 22.72% మద్దతు, మరో అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు ఉన్నట్లు సర్వేలో తేలింది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు లభించింది. ఈ సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీని సూచిస్తున్నా కానీ బీఆర్ఎస్ ఆధిక్యం కనిపిస్తోంది. ఈ ఎన్నికల ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉందని రాజకీయపరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.



# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 16.08.2025




## బీజేపీ వేములవాడ రూరల్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**- వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు రూరల్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ కార్యదర్శి మందా రాజేందర్ బూత్ అధ్యక్షులు ఆది జలంధర్ లింగంపల్లి కిషోర్ జంగం నరేష్ చొప్పరి కరుణాకర్ ముస్కాన్ సంజీవ్ సిరి వేణి హరీష్ సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్ కుమార్ జంగం వంశీ ఉప్పుల గౌతమ్ సామోజు గౌతమ్ జంకె మధు గంగచారి గంగాధర్ మనోజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం పుల్లయ్య భవన్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం గుమ్మి.పుల్లయ్య భవన్ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు జాతీయ పతాకం ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్రోద్యమంలో సీపీఐ పార్టీ ది ప్రధాన పాత్ర అని సాయుధ పోరాటాలు సైతం చేసిందని ఇదే రోజు కామ్రేడ్ అనబెరి ప్రభాకర్ జయంతి స్వాతంత్ర దినోత్సవం కావడం ఆయన జయంతిని కూడా జరుపుకోవడం కమ్యూనిస్టులుగా గర్వకారణం అని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 2002 వరకు నాగపూర్ లో ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యాలయం పై ఏనాడు జెండా ఎగురవేయని వారు,మేమే దేశభక్తులం అని చెప్పుకోవడం సిగ్గుచేటని మోడీ ప్రభుత్వం వచ్చినాక టాబ్లెట్ లపై సైతం జీఎస్టీ వేశారని 44 కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నం చేశారని బ్రిటిష్ వారు వేసిన శిస్తుల వలె బీజేపీ జీఎస్టీ పేరుతో పన్నులు వసూలు చేస్తోందని కార్మిక హక్కులను కాలరాస్తూ అమెరికా పెట్టుబడి దారి వ్యవస్థకు తొత్తుగా మారిందని ప్రజలు మేధావి వర్గం ఆలోచన చేయాలని సీపీఐ పార్టీ సాయుధ పోరాటం ద్వారా పేదలకు ఎన్నో వేల ఎకరాల భూమి పంచిన ఘనత సీపీఐ దాని100 సంవత్సరాల గణ చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ దని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకురాలు అనసూర్య కోరేపు క్రాంతి కడారి మల్లేశం కోకాపెల్లి శాంత ఆకుల ఆంజనేయులు విక్రమ్ పెంబర్ రాజు పండుగ చంద్రయ్య గాజుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొనె శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్' మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేరు ,మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజ్,మాజీ గ్రంధాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్, కారంగుల అశోక్ రెడ్డ్ , ప్రవీణ్, మాజీ కౌన్సిలర్లు అన్వర్, కాళ్ళ గణేష్ ,అంజద్ , జొన్నల నరసిమ్ములు ,బట్టు మోహన్ , కన్నయ్య, దుద్దెలి సూర్యం,పాక రావిప్రసద్ , పంపరి లక్ష్మన్, జమీల్ ,సర్వర్,అత్తీక్, ఖదీర్ , అజ్మత్ , సత్యం, ఇర్ఫాన్ , కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి సేవ సంస్థన్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పద్మ శాలి సేవ సంస్థన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు గేంట్యాల రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీట్లు పంపిణీ చేసుకొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఉప అధ్యక్షులు భగవాన్ ప్రధాన కార్యదర్శి తడగొప్పుల బాలరాజు క్యాషియర్ వేముల గంగాధర్ యెల్ల రాజు చిలుక దేవదాసు సురేందర్ శ్రీహరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 15

ఎల్కతుర్తి మండల కేంద్రంలో లిబిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్రదినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయింది దానికి గుర్తుగా స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా జాతీయ సేలవు దినంగా ప్రకటించిందని ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఉంది దేశానికి స్వేచ్ఛనివ్వడానికి ఎంతో మంది మహానుభావులు మహనీయులు ప్రాణాలు కోల్పోయారు వాళ్ల త్యాగఫలం ఈరోజు మనం గడిపే జీవితం వాళ్ళ త్యాగాలను మరువకూడదని ప్రతి సంవత్సరము ఆగస్టు 15 సందర్భంగా వాళ్ళ జ్ఞాపకాలను గుర్తు చేస్తూ నివాళులర్పించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో భాగంగా కంచర్ల శంకరయ్య ముష్కె వెంకటేష్ జనగాని కిష్టయ్య చిదురల వెంకటేష్ పల్లెపాటి మధుకర్ పెరుగు మధు నాంపల్లి అశోక్ బీట్ల లింగయ్య కోడం రమేష్ ఠాగూర్ శ్యామ్ సింగ్ అల్లి కుమార్ సింగర్ బోయిన రాజు నార్ల గిరి వెంకటేష్ గూడెల్లి శ్రీను అంబిరి శ్రీనివాస్ చదిరం రాకేష్ రామకృష్ణ పోలు నరేష్ గూడెం నాగరాజు ఘనబోయిన



నాగరాజు చిర్ర శ్రీనివాస్ హింగే దేవా రావ. సుకీనే సుధాకర్ మాచర్ల తిరుపతి సంపత్ రావు మోరే సురేష్ సల్వాల కిరణ్ ముప్పు రమేష్ గణేష్ శ్రీనివాస్ ఠాకూర్ కోటి సింగ్ తోట మల్లయ్య కనుకుంట్ల రమణ చారిబినెట్టం వెంకటేశ్వర్లు గొర్రె అరవింద్ మంతుర్తి తిరుపతి యాదవ్ తరిదులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 15 :

నారాయణఖేడ్ పట్టణంతో పాటు ఆయా మండల కేంద్రాల్లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు శుక్రవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ ఉమా హరతి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద డాక్టర్ ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఆయా ప్రభుత్వ కార్యాలయాలపైన అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 15 :

నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా పద్మశాలి మహిళా విభాగం తరపున వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయమే శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వరుడికి మహాభిషేకం,మహా హారతి, సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం పురోహితులు వెంకటేశం పంతులు ఆధ్వర్యంలో నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా పూజా కార్యక్రమాల అనంతరం పద్మశాలి మహిళా విభాగం నుండి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ, నేటి తరాల బాధ్యతపై ఎమ్మెల్యే గారు ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.



## అనారోగ్యంతో మహిళ మృతి

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి ఆగస్టు 15:



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాచర్ల రమ 45 సంవత్సరాలు గత రెండు సంవత్సరాల నుండి వివిధ ప్రైవేట్ హాస్పిటల్లో తిరుగుతూ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఆయన భర్త పాపులు తెలియజేశారు నిరుపేద సమస్యతో బాధపడుతూ నా యొక్కభార్య కోసంసుమారు మూడు లక్షలు రూపాయలు వైద్యం కోసం అప్పు చేసిన నా యొక్కభార్య చనిపోవడం తీవ దిబ్బంతికి గురవుతున్నానని తెలిపారు అనంతరం కూతురు సింధుజ పాత్రికేయులతో మాట్లాడుతూ మా యొక్క అమ్మ చనిపోవడం జీర్ణించు కోలేకపోతు న్నామని మా యొక్కనిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయగలరని కోరుతూ మరియు గ్రామ ప్రజలు కోరారు

## సత్తేగామ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 15:



నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్తేగామ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బాయిని శ్రీనివాస్ స్కూల్ పిల్లల అవసరాల కోసం శుక్రవారం సౌండ్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంగమేశ్వర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్కూల్ పిల్లల కోసం సౌండ్ బాక్స్ లు అందజేసిన శ్రీనివాస్ని శాలువాతో ఘనంగా సన్మానించి పిల్లలచే థాంక్స్ చెప్పించారు. తమ స్కూల్లో నిర్వహించే కార్యక్రమాలకు ఈ సౌండ్ బాక్స్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, యువకులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి






రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నేషనల్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఇన్ ఇండియా ఎన్యుజేఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోడం కనకయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం సీట్లు పంపిణీ చేసుకొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనువాస్ గున్నాల నరేష్ సంయుక్త కార్యదర్శి కోడం సురేష్ సహాయ కార్యదర్శి చిలుక దేవదాసు తాటిపల్లి నర్సింహా స్వామి నూక సంతోష్ చిలుక బాబు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మండలంలోని లక్ష్మీపురం పాక్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలోదామనాపల్లి లో సమాచార హక్కు చట్టం 2005 పై గ్రామంలో ఉన్న ప్రజలకు రైతు మిత్రులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు,సహకార సంఘ నూతన చైర్పర్సన్ పాతాళం సంగమేశ్వర రావు, పర్సన్స్ పండురు సత్యనారాయణ, నీలం శంకర్రావు , గ్రామ మాజీ సర్పంచ్ పాతాళం శ్రీనివాసరావు, కండేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జెట్టి మాణిక్యం, మైచర్ల పాలెం మాజీ గ్రామ సర్పంచ్, సంఘం మానిటరింగ్ ఆధికారి యు ఉమామహేశ్వరరావు , సంఘ సిబ్బంది, సీఈవో పాల్గొన్నారు.




# బాధ్యతలు చేపట్టిన త్రిమేన్ కమిటీ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించబడిన నాన్ ఆఫీసియల్ పర్సన్ ఇన్చార్జి కమిటీ ( త్రీ మెన్ కమిటీ ) శుక్రవారం ఉదయం 9 గంటల 40 నిమిషాలకు సంఘ ఆవరణలో గల చైర్మన్ ఛాంబర్ లో సంఘ చైర్ పర్సన్ గా పాతాళం సంగమేశ్వర రావు, పర్సన్ 1 గా పండు సత్యనారాయణ , పర్సన్ 2 గా నీలం శంకర్రావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రమాణం చేస్తూ, బాద్యతులు స్వీకరించారు.



# దేశభక్తుల ప్రాణ త్యాగమే నేటి స్వతంత్రం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఎందరో దేశభక్తులు, మహనీయుల పోరాటం,త్యాగాల ఫలమే మనం అనుభవిస్తున్న స్వతంత్రమని ఎమ్మెల్యే ముప్పిటి వెంకటేశ్వరరావు అన్నారు.

కొవ్వూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కార్యాలయం ఆవరణంలో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని, కమిషనర్ గ్రంధి సందీప్ తో కలిసి ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పథకాన్ని ఎగరవేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వతంత్రం కోసం ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని. బ్రిటిష్ పాలలో దేశం ఎంతో ఆర్థికంగా దోపిడీకి గురైందని స్వతంత్రం కోసం ఎందరో సమరయోధులు అమరులు వీరులు త్యాగమే నేటి స్వతంత్రం అని 1947 ఆగస్టు 15 స్వతంత్రం సిద్ధించిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆసన సాధనకు అనుగుణంగా విజినరీ ముఖ్యమంత్రి అన్నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో లో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దరమే లక్ష్యంగా కూటం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా తాజంగి పి.హెచ్.సి లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జి మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీత రామరాజు జిల్లా తాజంగి పి హెచ్ సి లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు డాక్టర్ సంతోష్ కుమార్ బాబు ,డాక్టర్ భవాని ఆధ్వర్యంలో తాజంగి సర్పంచ్ మహేశ్వరీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పలువురూ దేశ సమరయోధులను గుర్తు చేసుకుని వారు దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు అలాగే పలువురు ఎం ఎల్ హెచ్ పి, లకు అలాగే ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు, పలు కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని హెచ్ వి లక్ష్మి , ల్యాబ్ టెక్నీషియన్ ఎల్ టి సంజీవరావు, ఫార్మ్ సిస్ట ప్రకాష్, స్టాఫ్ నర్సులు అలివేలు. దేవి .హెల్త్ అసిస్టెంట్ నాయుడు. దేవి నాయుడు, మన్మధరావు. పలువురు ఏ ఎన్ ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




# ఉచిత బస్ సర్వీసును ప్రారంభించిన పోతల

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చెట్టుపల్లి పంచాయతీ లో మహిళల కు ఉచిత బస్సు సదుపాయాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నాయుడు ప్రారంభించారు. ఇప్పటివరకు గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తుల కోరికమేరకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చెట్టుపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం రూపొందించడంతో మహిళలు కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఈ ప్రాంతీయులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్లి గణేష్,ఉప సర్పంచ్ లక్ష్మి ,గ్రామ పార్టీ అధ్యక్షులు పాతాళం ఎర్రునాయుడు, కార్యదర్శి దుర్గారావు, పాతాళం, సత్యారావు కూటమి నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




# బాధ్యతలు చేపట్టిన జగన్నాథం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చీడికాడ పిఏసిఎస్ చైర్మన్గా గవరెడ్డి జగన్నాథం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు త్రిమన్ కమిటీలను నియమించిన సంగతి విదితమే. ఇందిరా భాగంగా అప్పలరాజుపురం కు చెందిన గవరెడ్డి జగన్నాథంలో చైర్మన్గా, చీడికాడకు చెందిన భూసాల దేవుడు నాయుడును డైరెక్టర్ గా, చుక్క పలికి చెందిన పేరపు అప్పారావు డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించడంతో శుక్రవారం లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం తులసి కళ్యాణ మండపంలో మాడుగుల ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్న :- టాపర్ కోచింగ్ సెంటర్

**ఎమ్మిగనూరు( నీలగిరి వార్త) ఆగస్టు 15**

టాపర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఆర్గనైజర్ బారిక చంద్ర శేఖర్ ,కరస్పాండెంట్ రఫిక్ ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లయోధుల మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గడ్డం నాగేంద్ర, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్, మాల మహారాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్న, మురళి కృష్ణ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు చార్లెస్, టౌన్ అధ్యక్షులు ప్రసన్న, మారెప్ప, పాల్గొని, ఎమ్మిగనూరు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ గారు , అడ్వకేట్ మురళి సార్, పాల్గొని, ముందుగా త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి,జండా వందనం జరిపి. దేశ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ, కుల మతాల కచ్చితంగా ఈ యొక్క స్వాతంత్ర వేడుకను సదానంతరం చిన్న పిల్లలకు చదువులలో రాణించిన విద్యార్థులకు బహుమతులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ, 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతోమంది ప్రాణాల త్యాగమని, ఎంతో మంది కృషి ఫలమే ఈరోజు ఈ యొక్క స్వతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని నాయకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో, టాపర్ చంద్ర , మురళీ, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డు అందుకున్న చోడవరం తహసిల్దార్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం తహసిల్దార్ ఏ. రామారావు ఉత్తమ అవార్డును అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ అందించిన అవార్డుల్లో తాసిల్దార్ రామారావు గౌరవ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తహసిల్దార్ కు అభినందనలు తెలిపారు.



# నవపేట్ మండలంలో జెండా కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆగస్టు 15. 79వ .స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని జెండా పండుగలో పాల్గొన్న. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్. ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకు 18 వ శతాబ్దం చివరి వరకు దేశంలోని చాలా బాగానే తమ పరిపాలన కింద కొన్ని రాజ్యాంగంలో తమ ప్రభావం కిందకు తీసుకొచ్చారని 19వ శతాబ్దం తొలినాటికీ వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయిందని. 1858 వరకు భారతదేశ సర్వభౌమునిగా మేఘల్ పరిపాలకులే ఉన్న 19వ శతాబ్ది తరణాల నుంచి ఆయన గౌరవాన్ని తగ్గిస్తూ వచ్చారు చివరకు 1857 ప్రథమ స్వతంత్ర జరిగి భారత సిపాయిలు రాజులు అందులో ఓడిపోయాక 1858లో బ్రిటిష్యాన్ని భారత సామ్రాజ్యదినేత్రి అయ్యాక దేశం బ్రిటిష్ పాలన కిందకు వచ్చిందని బ్రిటిష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్రం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాలు ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు నేపథ్యంలోను భారతీయ స్వాతంత్ర పోరాటాల ఫలంగానే దేశానికి 1947 ఆగస్టు 14 వరదరాతి స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. ఏక్ మామిడి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కు పరమేష్. టిప్పు సుల్తాన్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి

**హైదరాబాద్ నీలగిరి వార్త (ఆగస్టు 15)**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంతం విజయలక్ష్మిని శుక్రవారం నియమిస్తూ రాష్ట్ర సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ హిమాయత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. విజయలక్ష్మి రంగారెడ్డి జిల్లాలోని బీసీల అందర్నీ ఐక్యపరచి రాజకీయరంగంలో సగం వాటా కోసం మహిళల ను సమీకరించాలని నరేందర్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్ సలహాదారులు మిద్దెల మల్లేశం గౌడ్ మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ శక్తి గణపతి దేవాలయ 29వ వార్షిక మహోత్సవాలు

**హైదరాబాద్ నీలగిరి వార్త (ఆగస్టు 15):**

గాంధీనగర్ సికింద్రాబాద్ లోని శ్రీ శక్తి గణపతి దేవాలయ 29వ వార్షిక మహోత్సవాలు శుక్రవారం ఉదయం 9 గంటలకు హోమం, 11:30 గంటలకు స్వామివారి ఉయ్యాల సేవా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు పూజలు చేశారు.



# ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య”

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు “కాలే యాదయ్య” 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం చేవెళ్ళ సొసైటీ, మున్సిపాలిటీ , మార్కెట్ యార్డు, కోర్టు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఇఓ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మహిళా సమాఖ్య కార్యాలయాల ఆవరణలో చేవెళ్ల పట్టణంలో “జాతీయ జెండా ఆవిష్కరణ” కార్యక్రమాలలో పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు “కాలే యాదయ్య” చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ ఏసీపి సిఐ లకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..

## తెలిపిన పులి శ్రీకాంత్ పటేల్

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

బాలానగర్ పోలీస్ స్టేషన్ ఏసిపి పి నరేష్ రెడ్డి సీఐ నరసింహ రాజు లకు మర్యాదపూర్వకంగా కలిసి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ మొదట ఏసిపి సిఐలను శాలువాతో సన్మానించి స్వాతంత్ర కానుకగా జాతీయ జెండా ఇచ్చి సన్మానించిన పులి శ్రీకాంత్ పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ ప్రాంతంలో శాంతి భద్రత విషయంలో రాజీ లేకుండా ధర్మబద్ధంగా డ్యూటీ నిర్వహిస్తూ ప్రజల మెప్పులు పొందుతున్న ఏసిపి సీఐ లకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి జర్నలిస్ట్ టి రాజగోపాల్ పులి శివకుమార్ గౌడ్ బైరగాని సదానందం దండు రవి గౌడ్ పులి శ్రీకాంత్ గౌడ్ బి ఎస్ ఎస్ కుమార్ రామ్మోహన్ సురేష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పారశాలలో జాతీయ జెండా ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొని జాతీయ జెండా ఎగరవేసిన జి విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎగురుతున్నది మువ్వన్నెల కీర్తిపతాకం దేశ సమైక్యతకి అది తలమానికం మహాత్ముల త్యాగానికి అది త్యాగఫలం.ధైర్యానికి ప్రతీక అయిన కాషాయవర్ణం.సత్యానికి చిహ్నామైన శ్వేతవర్ణం... ప్రగతికి ప్రతిరూపమైన హరితవర్ణం.స్వాతంత్ర భావాన్ని ప్రతిబింబించే.విజయద్వాజానికి భరతమాత ముద్దుబిడ్డల వందనం.స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ... వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ 75వ, స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.



# బాలానగర్ ఏసీపి సిఐ లకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పులి శ్రీకాంత్ పటేల్

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

బాలానగర్ పోలీస్ స్టేషన్ ఏసిపి పి నరేష్ రెడ్డి సీఐ నరసింహ రాజు లకు మర్యాదపూర్వకంగా కలిసి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ మొదట ఏసిపి సిఐలను శాలువాతో సన్మానించి స్వాతంత్ర కానుకగా జాతీయ జెండా ఇచ్చి సన్మానించిన పులి శ్రీకాంత్ పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ ప్రాంతంలో శాంతి భద్రత విషయంలో రాజీ లేకుండా ధర్మబద్ధంగా డ్యూటీ నిర్వహిస్తూ ప్రజల మెప్పులు పొందుతున్న ఏసిపి సీఐ లకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి జర్నలిస్ట్ టి రాజగోపాల్ పులి శివకుమార్ గౌడ్ బైరగాని సదానందం దండు రవి గౌడ్ పులి శ్రీకాంత్ గౌడ్ బి ఎస్ ఎస్ కుమార్ రామ్మోహన్ సురేష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈరోజు పరిగి లో జరిగే వికలాంగుల చేయూత

పెన్షన్ దారుల సమావేశమును విజయవంతం చేద్దాం రండి

చౌడపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య పిలుపుమేరక

**నీలగిరి వార్త చౌడపూర్ మండల ప్రతినిధి ఆగస్టు 16**

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిది కొత్తపల్లి గ్రామంలో ఈరోజు పరిగి లో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సమావేశమును విజయవంతం చేద్దామని చౌడపూర్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మొగులయ్య కొత్తపల్లి గ్రామ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ 2000 నుండి4000 వేలకు వికలాంగులకు పెన్షన్ 4000 నుండి 6000 కు పెంచాలని అదేవిధంగా పూర్తి అంగవైకల్యం గలవారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని గత మూడున్నర సంవత్సరాలుగా కొత్త పెన్షన్ అర్హులందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య కోరారు ఇందులో భాగంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు శారద గార్డెన్ పరిగి నియోజకవర్గానికి పెన్షన్ దారులు భారీగా తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నరసింహులు చెన్నయ్య కృష్ణయ్య రమేష్ శ్రీను విజయ్ పెంటయ్య మరియు తదితరులు పాల్గొన్నారు



# మన యూత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్ :**

భారత 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కాశిబుగ్గ తిలక్ రోడ్డు ఎల్బీనగర్ లోతుకుంట లో శుక్రవారం మన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా 21వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ ఫురా?న్ యూత్ అధ్యక్షులు ల్యాదల్ల రాజ్ కుమార్,కమిటీ సభ్యులతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి, ఈదునూరి అజయ్ కుమార్, కోశాధికారి బిర్రు రాజు, ఉపాధ్యక్షులు బిర్రు సంపత్, సహాయ కార్యదర్శి ఈసంపల్లి కుమారస్వామి, సహాయ కోశాధికారి ఇమ్మడి రాజు, ఆర్గనైజర్ దౌడు నిఖిల్, కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ పోలీస్ స్టేషన్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో బాలానగర్ సీఐ నరసింహారాజు జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయగీతం ఆలపించిన అనంతరం సీఐ నరసింహారాజు మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల అలుపెరుగని పోరాటం మనకు స్వాతంత్రం సిద్ధించిందని ఈరోజు మనం జెండా ఎగరేస్తున్నప్పుడు మనకు ఆ స్వాతంత్రం అందించడానికి కష్టపడిన ఎంతో మంది వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. స్వాతంత్రం అంటే కేవలం స్వేచ్ఛ మాత్రమే కాదు బాధ్యత కూడా అని మన ప్రాంతం మన ప్రజల భవిష్యత్తు ప్రజల సహాయ సహకారాలు ఉన్నప్పుడే క్రైమ్ అనేది అడ్డుకట్టపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు హాజీ వినోద్ సరిత హనుమయ్య లా అండ్ ఆర్డర్ కానిస్టేబుల్స్ క్రైమ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

బాలానగర్ రాజు కాలనీ చౌరస్తాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బండి రమేష్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీకాంత్ పటేల్ ఘనంగా స్వాగతం పలికారు. పూలదండ వేసి శాలువతో సత్కరించారు. అనంతరం బండి రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయ గీతం పాడిన అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలం స్వాతంత్రం సిద్ధించిందని కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. భారత్ మాతాకీ జై స్వాతంత్ర దినోత్సవం వర్ధిల్లాలి అనే నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ పులి శివకుమార్ గౌడ్ బైరగాని సదానందం దండు రవి గౌడ్ పులి శ్రీకాంత్ గౌడ్ బి ఎస్ ఎస్ కుమార్ రామ్మోహన్ సురేష్ తదితర నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నవోదయ యువజన సంఘం కమిటీ హాల్ దగ్గర జెండా ఎగరేసిన అధ్యక్షులు ముక్కు రవికుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎక్మామిడి గ్రామంలో నవోదయ జన సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 15. 79 వ. స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న యువజన సంఘం యువకులు నాయకులు పాల్గొని జెండా ఎగరవడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన మహానుభావులు ఎందరో ఉన్నారని వాళ్ళ ఆశయం మేరకు ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జెండా పండుగను ఘనంగా ప్రతి గ్రామంలో వాడలో పట్టణాలలో దేశంలోనే ఎక్కడైనా ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని అధ్యక్షులు రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ఎక్ మామిడి మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ. మాజీ ఎంపీటీసీ మర్పల్లి దేవయ్య. పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాధిక గోపాల్. టిఆర్ఎస్ యువ నాయకులు రాఘవేందర్ రెడ్డి. యాదవ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముక్కు పరమేష్. కే సుభాష్. అనంతయ్య. మొగులు జాల అనంతయ్య. బుచ్చయ్య. చనుగోముల వెంకటయ్య. ముక్కు రాము. ముక్కు ప్రవీణ్. గడ్డం రాజేందర్. గొర్రె చంద్రశేఖర్. మర్పల్లి శేఖర్. అదేవిధంగా యువకులు నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బాలానగర్ ఏసీపి సిఐ లకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు - తెలిపిన పులి శ్రీకాంత్ పటేల్

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

బాలానగర్ పోలీస్ స్టేషన్ ఏసిపి పి నరేష్ రెడ్డి సీఐ నరసింహ రాజు లకు మర్యాదపూర్వకంగా కలిసి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ మొదట ఏసిపి సిఐలను శాలువాతో సన్మానించి స్వాతంత్ర కానుకగా జాతీయ జెండా ఇచ్చి సన్మానించిన పులి శ్రీకాంత్ పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ ప్రాంతంలో శాంతి భద్రత విషయంలో రాజీ లేకుండా ధర్మబద్ధంగా డ్యూటీ నిర్వహిస్తూ ప్రజల మెప్పులు పొందుతున్న ఏసిపి సీఐ లకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి జర్నలిస్ట్ టి రాజగోపాల్ పులి శివకుమార్ గౌడ్ బైరగాని సదానందం దండు రవి గౌడ్ పులి శ్రీకాంత్ గౌడ్ బి ఎస్ ఎస్ కుమార్ రామ్మోహన్ సురేష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

బాలానగర్ లో గల సేవాలాల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ హాజరయ్యారు. బండి రమేష్ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి జర్నలిస్ట్ రాజగోపాల్ సేవాలాల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఏం రాజు నాయక్ పులియా వెంకటేష్ అశోక్ కిషన్ లక్ష్మణ్ కె కిషన్ పీరియా రాజు తిరుపతి హనుమంతు గౌడ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# బిల్డింగ్ ఓనర్స్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

బాలానగర్ అక్షయ్ ఎంక్లేవ్ బిల్డింగ్ ఓనర్స్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండస్ట్రీ అధ్యక్షుడు దిడ్డి ప్రభాకర్ హాజరయ్యారు.బిల్డింగ్ ఓనర్స్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నామ సుధాకర్ బాబు జి భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోటేశ్వరరావు శ్రీరాములు గౌడ్ ఇండస్ట్రీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పధకాలు పేదలకు అందాలి

### జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

భారతదేశ స్వతంత్ర పోరాటంలో లక్షలాదిమంది అమరులయ్యారని బ్రిటిష్ వారి తూటాలకు నెలకొరిగారని వారందరి త్యాగాల ఫలితంగానేడు మనం స్వేచ్ఛ స్వాతంత్రం అనుభవిస్తున్నామని పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు అన్నారు. అప్పం వీరయ్య జ్ఞాపకార్థం నిర్మించిన పద్మశాలి భవన్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా దేశంలో పేదరికం పోలేదని సంక్షేమ పథకాలు పేదలకు అందాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం పద్మశాలిలలో ఉన్నటువంటి పేదలను, చేనేత కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వం పద్మశాలిలకు అందిస్తున్న కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందడం లేదని, నిరుపేదలకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. పద్మశాలీలు వ్యాపారాలు చేస్తూ నలుగురికి ఉపాధి కల్పిస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహాయం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కునుకుంట్ల శారదా దేవి జిల్లా మహిళా అధ్యక్షురాలు, దూలం నగేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎలగందుల సుదర్శన్, మిట్ట కొల యుగంధర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు, ఏలె సత్యనారాయణ , పున్నం వెంకటేశ్వర్లు, మిరియాల సుధాకర్, పొడుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన పద్మశాలి సంఘం నాయకులు మాపునూరి కృపాకర్ కు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు.



# సుశ్రుత గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఎగరవేసిన మండల అధ్యక్షులు బందనకంటి ద్రోణాచారి

**మిర్యాలగూడ/ నీలగిరి వార్త/ ఆగస్టు 15**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ కార్యాలయం నందు అందరూ మన ఆర్ఎంపి పిఎంపి కుటుంబ సభ్యులు సమయపాలన పాటించి వచ్చినందుకు, ఈ యొక్క స్వాతంత్ర దినోత్సవ వేడుక ను విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను, ఈ యొక్క కార్యక్రమంలో మిర్యాలగూడ మండల అధ్యక్షులు బంధన కంటి ద్రోణాచారి జండా ఎగరవేయడం జరిగింది, రాష్ట్ర ఈసీ మెంబర్, మునీర్ , డివిజన్ కార్యదర్శి రవి మండల ప్రధాన కార్యదర్శి మచ్చ లక్ష్మణ్ , మిర్యాలగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నం రమేష్ బాబు , మండల ఉపాధ్యక్షులు అంజయ్య , ప్రచార కార్యదర్శి వేణు , ముఖేష్ , శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, పిచ్చయ్య, వెంకన్న, సలీం, మంగళ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# నేటి స్వేచ్ఛ నాటి స్వాతంత్ర ఉద్యమ త్యాగాలే, సర్పంచ్,పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయతీ లో దారేలా డిమ్ గూడ గ్రామాల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం, సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి మాట్లాడుతూ నేటి భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు ఉండగలుగుతున్నామంటే నాటి స్వాతంత్ర సమరయోధులు చేసిన పోరాటం వారి ప్రాణ త్యాగాలే నేడు మూడు రంగుల జెండా పండగ చేసుకోగలుగుతున్నామని ఝాన్సీ లక్ష్మీ బాయ్ అల్లూరి సీతారామరాజు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లాంటి మహానీయుల ను స్మరించు కోవటం మహానీయుల త్యాగ ఫలితమే భారత దేశ స్వాతంత్రమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందుతుందని నేటి గ్రామాల అభివృద్ధియే దేశ అభివృద్ధికి భావిభారత పౌరులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ప్రతి రైతు ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని దేశ అభివృద్ధికి గ్రామ అభివృద్ధి పట్టుకొమ్మలుగా గాంధీ చెప్పినట్టు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమాన్ని గ్రామస్థాయిలో ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఇప్పటికే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు డబ్బు ఇచ్చే కార్యక్రమం చేస్తుందని దీపం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి మూడు గెస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తుందని సంవత్సరానికి ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద డబ్బులు వేసే కార్యక్రమాలు చేస్తున్నామని నేటి నుంచి ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ పాండురంగ స్వామి చేతుల మీదగా విద్యార్థులకు ప్రైజులను అందించారు%ఖు% ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి పి మల్లికార్జున్ ద రెల స్కూల్ ఉపాధ్యాయురాలు జి ఎన్ రత్నం వార్డు మెంబర్లు మన్మధరావు గ్రామ పెద్దలు వైకుంఠరావు దేవేంద్రుడు పీస కమిటీ ఉపాధ్యక్షులు కార్య దర్శులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు గోపాలం నాగేశ్వరరావు దామోదరం ఆనందరావు టిడిపి నాయకులు కిల్లో లైకాన్ చిట్టి చైత్రపాలుడు లోహితాసు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు



# స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలి

### పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలని వారి వద్దనే మనకు అవసరమైన సరుకులను వస్త్రాలను, కొనుగోలు చేయాలని పట్టణ కాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అసోసియేషన్ భవనం వద్ద జరిగిన స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా వస్తున్నటువంటి వ్యాపారాలను చాలామంది వదులుకోలేక, పెట్టుబడులు పెట్టి నలుగురికి ఉపాధి కల్పిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని వారికి జిల్లా ప్రజలు అండగా నిలవాలని అన్నారు. మనకు అవసరమైన వస్త్రాలను పండగల సమయంలో కొనుగోలు చేసి మన స్థానిక వ్యాపారులకు ఉపాధి కల్పించాలని అన్నారు. స్థానిక వ్యాపారులు అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారని కాబట్టి మనం కూడా వారికి అండగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, జిల్లా కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి సింగిరి కొండ రవీందర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, కోమలి యాదగిరి, అనంతుల రాజా, పిఆర్వో పాపని యాదిగిరి, తేలుకుంట్ల వెంకన్న,, గుంటి మధుసూదన్, ఎలగందుల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు



# ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

### పాలకీడు మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త పాలకీడు**

పాలకీడు మండలం ప్రభుత్వం కార్యాలయం నందు జరుపుకున్న 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం తాసిల్దార్ కమలాకర్, పాలకీడు ఎస్సై కోటేశ్ మండల ప్రజా పరిషత్ అధికారి గీత, పాలకీడు ఎంఈఓ కం ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య, ప్రతి గ్రామపంచాయతీలో వారు వారి కార్యాలలో 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భరతమాత బానిస సంకెళ్లు తెంచడం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో దేశ ప్రగతిలో మన వంతు పాత్ర పోషిద్దాం.మండల ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు పాలకీడు మండల అధికారులు.



# పోడియం బహుకరణ

**నీలగిరి వార్త పాలకీడు**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకీడులో 1997-98 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలకు ఎంతోకొంత మంచి చేయాలనే ఆలోచనతో తమవంతు సాయంగా పోడియం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాటయ్య ఉపాద్యాయులు స్వప్న,శ్రీనివాస్ రెడ్డి,సైదులు పూర్వ విద్యార్థులు వెంకటేశ్వర్లు, బిక్షం, సైదులు, ముజీద్,శ్రీను,గంగాధర్,జ్యోతి పాల్గొన్నారు.



# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**




జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల సూర్యాపేట పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం వద్ద శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్,పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షారూఖ్ ఆవిష్కరించి మాట్లాడారు. నాటి మహనీయుల త్యాగ ఫలితం నేటి స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించు కుంటూ ముందుకు సాగాలన్నారు. యూనియన్ కార్యాలయం వద్ద ఈ వేడుకలను నిర్వహించుకోవటం ఆనందంగా ఉందన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్, అధ్యక్షుడు షేక్ షారుక్, గోదల సైదులు, దేవత్ చిన్ని, కప్పల ఉపేందర్, ఆర్ ఫణి, పెరుమాళ్ల ప్రవీణ్, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, మొండి కత్తి వెంకన్న, సిద్ధిఖ్, రత్నావత్ సైదులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోగువారి గూడెంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### బండ్ల అయోధ్య రామయ్య జ్ఞాపకార్థంగా, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 15**

ప్రాథమిక పాఠశాల గోగువారిగూడెం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ విద్యార్థులకు కీ.శే. బండ్ల అయోధ్య రామయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి బండ్ల అనసూర్యమ్మ 15000/- విలువ జేసే స్కూల్ బ్యాగులను ప్రధానం చేయడం జరిగింది. మైలపల్లి వెంకటేశ్వర్లు వారి తండ్రి మైలపల్లి గోవిందయ్య జ్ఞాపకార్థం 5వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా నగదు 1500/- ఇవ్వనైనది.
అదేవిధంగా ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల కొరకు మంటిపల్లి సతీష్, పురం ఉపేందర్, కొండ సతీష్, చింతమళ్ళ నాగస్వామి లు 500 రూపాయలు చొప్పున 2000/- ఇవ్వనైనది. వీరందరికీ పాఠశాల తరపున కృతజ్ఞతలు. ఈ కార్యక్రమానికి హాజరైన %యూరాజ% చైర్మన్ చంద్రమ్మ కి , పంచాయతీ కార్యదర్శి జగదీష్ కి అంగన్వాడీ టీచర్లు, ఝాన్సీ, మల్లేశ్వరి కు ఫొటో గ్రాఫర్ కి , గ్రామ పెద్దలకు , విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు జనార్దనాచారి కి, కవిత కి ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుడి కోట్యానాయక్ ధన్యవాదాలు తెలియజేశారు



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

### జాతీయ జెండాను ఎగురవేసిన లయన్స్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, కళాశాల విద్యార్థులకు యువ వికాస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, లయన్స్ ఐ హాస్పటల్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడ ఉచితంగా కళ్ళజోళ్ళు కంటి పరీక్షలు చేస్తూ ఆసుపత్రి ద్వారా అవసరమైన వారికి కంటి పరీక్షలు చేస్తున్నామని లైన్స్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్ అన్నారు... లయన్స్ క్లబ్ సర్వీస్ సెంటర్ వద్ద జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా చిరు వ్యాపారులకు కూరగాయల వ్యాపారులకు సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట సెక్రటరీ గుండా లక్ష్మయ్య, ట్రెజరర్ పాశం అనంతరావు, లయన్స్ ఐ హాస్పిటల్ ప్రెసిడెంట్ మాజి ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, ఉప్పల రాజేంద్రప్రసాద్ సెక్రెటరీ, గుడిపూడి వెంకటేశ్వరరావు, ఈగ దయాకర్ గుప్తా , బండారు రాజా, పటేల్ నరసింహారెడ్డి, దేవి రెడ్డి రవీందర్ రెడ్డి , సవరాల సత్యనారాయణ, బెజగం ఫణి, మిర్యాల వెంకటేశ్వర్లు కుమ్మరికుంట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# మద్దిరాల మండలం లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 16**

బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర సంగ్రామంలో అసువులు బాసిన వేలాదిమంది అమరుల త్యాగఫలమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర దినోత్సవం మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరు బాటలో నేలకొరిగిన అమరులకు నివాళులర్పిస్తూ మండల ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఎస్సై వీరన్న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం మద్దిరాల మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మండల కేంద్రం మద్దిరాలలో శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ఆఏషా పర్వీన మండల ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వీరన్న మద్దిరాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ స్వామి రైతు వేదిక ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు మండలంలోని వివిధ గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది మద్దిరాల గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుల్తాన్ నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పలితంగా ఎంతోమంది ప్రాణ త్యాగాల వల్ల ఈరోజు మనం జాతీయ జెండాను ఆవిష్కరించుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు నేటి యువత వారి ఆశయ సాధన కొరకు కృషి చేయాలని కోరారు మద్యం డ్రగ్స్ రహిత భారతదేశం గా ఉండాలంటే యువత వాటికి దూరంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం ఆదర్శ చైర్మన్ ఆశా వర్కర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి దోమలను నివారించాలి"

కలకోవ గ్రామాన్ని సందర్శించిన డి.ఎం.హెచ్. ఓ. జి .చంద్రశేఖర్

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి డిప్యూటీ డిఎంహెచ్వో జయమనోహరి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 15



మునగాల:మండలపరిధిలోని కలకోవ లో జరిగే ఫీవర్ సర్వే, వైద్య శిబిరాన్ని మరియు జ్వర పీడితుల గృహాలను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి జి చంద్రశేఖర్, డిప్యూటీ డీ.ఎం. హెచ్.ఓ. జయ మనోహరి ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీశైలం, సందర్శించారు.ఎంపీడీవో కే.రమేష్ దీన దయాల్, వైద్యాధికారి వినయ్ కుమార్, ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ వర్కర్లు దోమలార్వాలను తొలగించారు, చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు పంపించారు. ప్రజలకు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు..ఈరోజు ఐదుగురికి సాధారణ జ్వరాలు వచ్చాయి వారికి చికిత్స చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో మలేరియా సభ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్,. డి పి ఎం ఓ అమర్ కుమార్,హెల్త్ అసిస్టెంట్ లు లింగం రామక్రిష్ణ,లింగయ్య, ఏఎన్ఎంలు నాగమణి, పద్మ, నరసమ్మ, లలిత,శాంతమ్మ, పావని, గ్రామపంచాయతీకార్యదర్శి సైదులు,ఆశావర్కర్లు గ్రామపంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడమే బతుకమ్మ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం

బతుకమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాచేపల్లి బుచ్చయ్య ( శేఖర్)

దేవరకొండ నీలగిరి వార్త

సామాజిక, సాంస్కృతిక, సాహిత్యం, విద్యా రంగంలో సహకరించడం బతుకమ్మ ఫౌండేషన్ లక్ష్యమని, చిన్నారులకు సహకరించడం పల్లె పల్లెల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, పరిస్థితులను దాటుకొని వెలుగులోకి వచ్చే విద్యార్థులను ప్రోత్సహించడం తమ లక్ష్యమని బతుకమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాచేపల్లి బుచ్చయ్య(శేఖర్) మరియు అధ్యక్షురాలు డాక్టర్ బండారు సుజాత శేఖర్ తెలియజేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చౌటుప్పల్ ప్రాంగణంలో నిర్వహించిన జెండా కార్యక్రమంలో వారు పాల్గొని 2024 - 25 సంవత్సరంలో ఈ పాఠశాల ద్వారా పదవ తరగతి పరీక్షలు హాజరై అత్యున్నత మార్కులు సాధించిన మొదటి ముగ్గురు చరణ్, భార్గవ్,మానస లను శాలువా, వెండి బిళ్ళ మరియు బతుకమ్మ ఫౌండేషన్ సర్టిఫికెటుతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సత్యమ్మ, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం హాజరై స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ స్వతంత్ర దినోత్సవం రోజే హైదరాబాదులోని లయన్స్ క్లబ్ ఆఫ్ డెక్కన్ హైదరాబాద్ పాఠశాలలో బతుకమ్మ ఫౌండేషన్ ద్వారా జెండాపోల్ ఏర్పాటు చేయడంలో సహకరించి స్వతంత్ర వేడుకల్లో లయన్ దాచేపల్లి బుచ్చయ్య వ్యవస్థాపకులు అధ్యక్షురాలు లయన్ డాక్టర్ సుజాత శేఖర్ పాల్గొనడం జరిగింది.



# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ సెక్రటరీ%డ% డిప్యూటీ డైరెక్టర్ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షతన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ చైర్ పర్సన్ రేకపల్లి మంగామణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మహాత్మా గాంధీ,బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి జాతీయ జెండా ను ఎగరవేశారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు . ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గంలో ప్రజలకు, రైతు సోదరులకు స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు ఎందరో దేశభక్తులు మహనీయులు పోరాట త్యాగమే ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్రమని తెలియజేస్తూ రైతే దేశానికి వెన్నెముక అని రైతుని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీల ద్వారా అనేక సేవలు చేసే అవకాశం నాకు వచ్చినందుకు నేనెంతో గర్విస్తూ రైతుకి గిట్టుబాటు ధర కల్పించుటలో మరియు రైతుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మట్టే వీర వెంకటవరప్రసాద్ రావూరుపాడు ఎక్స్ ఎంపీపీ రేకపల్లి ముత్యాలరావు సిద్ధి దుర్గాప్రసాద్ ఏఎంసి కార్యాలయ సిబ్బంది యు.డి.సి ఎన్.మాధురి, జె.యం.ఎస్ లుపోసిరత్నం,చిట్టిబాబు, నక్కా వెంకటరత్నం, సుంకవల్లి హరికృష్ణ,దాసరి మోహన్, చోళ్ల వెంకటరాజు, నాగేశ్వరరావు, కె.సురేష్, పి.శివ మర్రి సుబ్రమణ్యం, బాలాజీ, గణేష్ వర్మ పాల్గొన్నారు.



# ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టీల్ బాటిల్స్ పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతూ ప్లాస్టిక్ ని నిర్మూలించాలని ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ అన్నారు. 79 వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఏ పల్లి మండలంలోని అజ్మాపురం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్టీలు బాటిల్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ సామాజిక చైతన్యం పర్యావరణం ప్లాస్టిక్ నిర్మూలనపై కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. కరోనా లాంటి సమయంలో పేదలకు నిత్యవసర వస్తువులను మాస్కులను బియ్యం పంపిణీ చేసిందని తెలిపారు. ప్రతి విద్యార్థి సైతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్, ఉపాధ్యక్షులు అన్వర్ , కరాటే మాస్టర్ శీను, జానకిరామ్ ,రామావత్ రాజు, ఎండి మక్బూల్, బ్రహ్మం, కొండ ప్రేమ్ కుమార్ ,టి. ప్రతాప్, జక్కుల లింగం, ఎండి సాబీర్, గ్రామ మాజీ చైర్మన్ మాజీ సర్పంచ్ ఇరగ దిండ్ల రామకృష్ణ, గుండాల వెంకట్, మాస్టర్ జగన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# కలకోవ గ్రామంలోఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 15




మునగాల:మండలపరిధిలోని కలకోవ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలో గ్రామపంచాయతీకార్యాలయంలో, మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, జిల్లాపరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తేజ రామ్, ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బుంగ రాజు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పంచాయతి కార్యదర్శి దొంగరి సైదులు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో, జిల్లా పరిషత్ హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పనస లక్ష్మీ శంకర్, ప్రాథమిక పాఠశాల అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ పనస రవీనా విజయ్, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి పనస విజయ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్, మాజీ సర్పంచ్ మండవ సత్యనారాయణ, సిర్ర శ్రీను, బీసీ సెల్ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరావు, స్వేరో మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, సిబ్బంది, గ్రామప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చీడి కాడ నీలగిరి వార్త ప్రతినిధి

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చీడికాడ పోలీస్ స్టేషన్, సచివాలయం, విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద ఆయా శాఖ అధికారులు పతాకావిష్కరణ కావించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కిషోర్ లింకన్ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత విద్యార్థులు తెలుసుకోవాలని, సెల్ ఫోన్లకు ఎడిట్ కాకుండా హిందూ సంప్రదాయాలు, స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, ప్రముఖ దినోత్సవం ప్రతి విద్యార్థి తెలుసుకున్నప్పుడే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్రం కోసం పాటుపడిన మహనీయుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సెక్రటరీ జన్మదినం ఫేత్ గర్ల్స్ హాస్టల్లో పండ్లు బిస్కెట్లు పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొండ భీమన పల్లి ఫేత్ గర్ల్స్ హాస్టల్ లోని విద్యార్థినిలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఈడెం రాములు మాట్లాడుతూ బాలికలు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. జెడిసి వనం శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్బుల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విద్యా వైద్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం లయన్స్ సభ్యులు మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివి బాలికలు తన కాళ్ల మీద తాను నిలబడే విధంగా ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు గర్ల్స్ హాస్టల్ నిర్వాహకులు నందు సైదిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో బాలికలను ముందుకు తీసుకెళ్లడం కోసం ఈ యొక్క హాస్టల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇడం రాములు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, కోశాధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు , జెడ్ సి వనం శ్రీనివాసులు, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ , ఫాస్ట్ ప్రెసిడెంట్ లు అంకం చంద్రమౌళి, చేపూరి భీష్మాచారి, చేరిపెల్లి యల్లయ్య, మాకం సాయి, నందు ,సైదిరెడ్డి, రఘు, తదితరులు పాల్గొన్నారు.




# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

ఎమ్మిగనూరు నిలగిరి వార్త (15ఆగస్ట్ )



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావుల త్యాగాల వల్లే మనకు ఈ స్వేచ్ఛ లభించిందని, వారిని స్మరించు కోవడం మన బాధ్యత అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని ఇది దేశంలో ఒక ఉదాహరణగా నిలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు తక్షణ సేవలను అందించేలా, ప్రభుత్వాన్ని గ్రామస్థాయికి చేరువ చేసిన విధానం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిందని తెలిపారు.వేదికపై పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వాతంత్ర దినోత్సవానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు,పట్టణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం వచ్చిన నాగినీడు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం కు చెందిన ఆంధ్రప్రదేశ్ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పుల్లేటి గంగాధర్ ఇంటికి మర్యాద రామన్న ఫేమ్ నాగినీడు శుక్రవారం వచ్చారు.సేంద్రియ వ్యవసాయంలో ఆయనకున్న ఆసక్తి తెలియజేసి అంతరించిపోతున్న సంప్రదాయ పంటల విత్తనాలనుఅడిగి తీసుకు వెళ్లారు. అతని పొలంలో వాటిని అభివృద్ధి చేస్తానని తెలిపారు. అంతరించిపోతున్న పంటలను వృద్ధి చేయడానికి ప్రయత్నం చేయడం చాలా సంతోషంగా ఉందని పుల్లేటి గంగాధర్ తెలిపారు.



# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు నియోజకవర్గం ఐ పంగిడి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల పాఠశాల పెరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సమక్షంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించటం జరిగింది.ఫెరెంట్స్ కమిటీ చైర్మన్ కారింకి వెంకట లక్ష్మీ వైస్ చైర్మన్ జనసేన నాయకులు మడిచర్ల నాగరాజు ముందుగా మహాత్మ గాంధీ, బిఆర్ అంబేద్కర్, నెహ్రూ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం, పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు,2024 సంవత్సరంలో 10వ తరగతిలో 500కు పైగా మార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు కు జనసేన గ్రామాధ్యక్షులు వాసిరెడ్డి వేంకటేష్,కన్నప్ప, పవన్ కళ్యాణ్ పాండవ సేన టీమ్ సభ్యులు కలిసి మొదటి, రెండు ,మూడు బహుమతి గా 2500రూ,2000,1500, మిగిలిన విద్యార్థులు అందరికీ 1000రూ చొప్పున నగదు బహుమతులు జనసేన దాతల సహకారంతో మొత్తం 1600 వేలు నగదును అందజేశారు షీల్డ్స్ అంధించటం జరిగింది.అలాగే మరికొంత మంది కూడా విద్యార్థులు కు నగదు బహుమతి అందించటు,,150 మంది విద్యార్థులకు రకరకాల ఈవెంట్స్ లో మొమెంటోలు,మెడల్స్, సర్టిఫికెట్స్ బహూకరణ స్వీట్స్ పంచటం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామారావు, జనసేన సీనియర్ నాయకులు పికే రంగారావు, పెరుగు శివ, బాలకృష్ణ పాల్గొన్నారు.

# బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బిజెపి జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాజీ సైనికులను వీరమరణం పొందిన సైనికుల కుటుంబ సభ్యులను సన్మానించిన నేతలు బిజెపి జిల్లా కార్యాలయం నుండి అదాలత్ అమరవీరుల స్థూపం వరకు జాతీయ జెండాలతో తీరంగా ర్యాలీ నిర్వహించిన నేతలు పాల్గొన్న బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి , మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, వన్నల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళిప్రసాద్, దొంతి దేవేందర్ రెడ్డి, డా పెసరు విజయ్ చందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా నాయకులు, డివిజన్ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రావు పద్మారెడ్డి కార్గిల్ యుద్ధంలో పోరాడిన రిటైర్డ్ మిలటరీ సిపాయ్ సుధర్షన్ రెడ్డి ని సన్మానించారు. అలాగే, మిలటరీలో పనిచేసిన లేట్ వెంకటేశ్వర్లుగారి భార్య పి. జ్యోతి ని కూడా సన్మానించారు జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది త్యాగాల ఫలితం. మన దేశం కోసం ప్రాణాలు



అర్పించిన వీరులను స్మరించుకోవడం మన కర్తవ్యం. ప్రతి పౌరుడు దేశభక్తిని మనసులో నింపుకొని, దేశ ప్రయోజనాల కోసం ఏకతా భావంతో ముందుకు సాగాలి" అని అన్నారు.మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మారెడ్డి మాట్లాడుతు ఇటీవల భారత్ విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ మన సైనికుల ధైర్యసాహసాలకు నిదర్శనం. ఈ విజయంతో పాటు, ఈ స్వాతంత్ర్య దినోత్సవం మన దేశ గౌరవం, ఆత్మగౌరవం, శక్తిని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

# వరంగల్ నగరంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజక వర్గంలో జాతీయ జెండా ఎగరావెసి సంబరాలు జరుపుకున్నారు దీనిలో భాగంగా కొత్తవాడలో. సిరాజ్ ఓదెలు. సంపత్ లు ఆధ్వర్యం లో ఎల్. బి. నగర్ ఇమేనియెల్. కయిరాతి. శేఖర్ ఆధ్వర్యంలో. దేశాయిపేట్ కిషన్. గిన్నారం రాజు. నాజ్మత్ పుర బోట్ల ప్రేమలత నితిన్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్ష లు బోట్ల ప్రసాద్. క్యాతం శ్రీను. రజిత. రాజశేఖర్ ఆధ్వర్యంలో తదితర ప్రాంతాలలో జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అయూబ్. జన్ను ఆదాం. గిన్నారం రాజు. డివిజన్ అధ్యక్షులు బోట్ల ప్రసాద్. పెండ్యాలా కిషన్ ప్రమీల నూతన్. క్యాతం శ్రీను.పద్మశాలి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ పద్మా, వినోద,రజిత,నితిన్ క్రాంతి ఉమర్,అజార్, ఐత క్రాంతి, తాజామ్ముల్ ఖాన్, వివిదా వాడల పెద్దలు పాల్గన్నారు.



# 40 డివిజన్లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 40 వ డివిజన్ లో జాతీయ జెండాను కార్పొరేటర్ మరుపల్ల రవి ఎగర వేసినారు కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతోమంది తాగ్యదనుల ఫలితంగా బ్రిటిష్ పాలకుల నుండి మన భారత దేశానికి స్వాతంత్రం లభించింది అని ఆయన అన్నారు. మన భారత దేశమునకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఎప్పుడైనా ఏర్పడినచో దేశ రక్షణ కోసం మనమందరం ఐక్యమత్యం గా ఉండి ద్రోహులను తరిమి కొట్టాలని ఆయన అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాటేటి శ్యామ్ సుందర్ నర్మెట కుమారస్వామి అల్లావుద్దీన్ ఏర కోటేశ్వర్ మరుపల్ల గౌతమ్ మాడిశెట్టి హరి గోనె మధు నర్మెట అక్షయ్ మాటేటి రజిత ఆకుల నరేష్ గుడిమల్ల రాజేందర్ పరిమళ రాయసమ్మయ్య కోరే కోమల సిరిమల్ల సక్కుబాయి సింగారపు కృష్ణ లు ఉన్నారు.



# వరంగల్ ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వతంత్ర వేడుకలు

## - జెండా ఆవిష్కరించిన వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండ ప్రకాష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం 79వ స్వతంత్ర వేడుకల సందర్భంగా ఆర్ఎస్టీ రోడ్ లో ఉన్న వరంగల్ ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మన ఈ స్వాతంత్ర వేడుకలు కారణమని వాళ్లు చూపిన అడుగుజాడల్లో నడుచుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. వరంగల్ ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నుండి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆర్యవైశ్య పేద పిల్లలకు విద్యా సహకారం అందిస్తూ ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం చేస్తూ ఆర్యవైశ్య పేద ఆడపిల్లలకు వివాహ సమయంలో ఆర్థిక సాయం అందజేస్తూ సంఘం ద్వారా వయోవృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ రూపంలో ఆర్థిక సాయం అందిస్తున్నాము అని అన్నారు. కొందరు కావాలని ఆర్యవైశ్య సంఘంలో కల్లలు సృష్టించేందుకు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అవి ఏవి మేము పట్టించుకోము మేము ధర్మ మార్గంలో నడుచుకుంటూ సంఘ అభివృద్ధికి పాటుపడుద్దామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ బాధ్యులు పాల్గొన్నారు.




# 27 డివిజన్ కొండా పటేల్ కాలనీలో జాతీయ జెండా ఎగురవేసిన - టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

27 డివిజన్ కొండా పటేల్ కాలనీలో జాతీయ జెండాను ఎగురవేసిన టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ 27 వడివిజన్లో యాకుపుర గోవిందరాజుల గుట్ట కింద ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర జాతీయ జెండాలు ఎగరేసి స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితం మన స్వతంత్రం తెచ్చుకున్నామని అన్నారు మహాత్మా గాంధీ మొదలుకొని పండిట్ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్రబోస్ శ్రీమతి ఇందిరాగాంధీ మన దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు మహనీయుల త్యాగాలను వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొండా పటేల్ కాలనీ అధ్యక్షులు దౌడు నాగరాజ్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడ శారద గూడ రమ్య కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్ పొలెపాక విశాల్ బాబు గూడ నవీన్ ఎర్రం మణిదీప్ ఠాగూర్ బజరంగ్ సింగ్ జహీరా బేగం రజియా బేగం పద్మ బిక్షపతి కొండా కొండా పటేల్ కాలనీ కమిటీ సభ్యులు శ్యామల మార్క్ ఎస్.కె సలీం ఒడపల్లి రవి ఒంటెద్దుల శ్రీకాంత్ వెలగొండ శ్రీనివాస్ ఎస్.కె కొండపర్తి శ్రీలత ఓరుగంటి రేణుక దామర కొండ విజయలక్ష్మి పొడి శెట్టి సరళ దేవి చింతం స్వరూప రబ్బాని తదితరులు కొండా పటేల్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ సబ్ డివిజన్ ఏసీపీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ యువ ఐపీఎస్ అధికారి %శుభ్రా% నాగ్రెల్ శుభం ప్రకాష్ ఆధ్వర్యం లో కార్యక్రమం నిర్వహణ. ఏఎస్పీ నాగ్రెల్ శుభం ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. పౌరుల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. క్రైమ్ ఏసీపీ పి. సదయ్య, మట్టేవాడ, ట్రాఫిక్, క్రైమ్ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రావు, సుజాత, రాఘవేందర్ తో పాటు సిబ్బంది హాజరు. జాతీయ గీతాలాపనతో స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళులర్పించిన పోలీస్ అధికారులు.



# 29వ డివిజన్లో ప్రధానంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శుక్రవారం 29వ డివిజన్ రామన్నపేట యందు గంగపుత్ర సంఘం భవనం సమీపం ప్రధాన కూడలిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తాళ్లపల్లి రమేష్ టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ దాస్యం విజయభాస్కర్ హాజరై పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ వైస్ చైర్మన్ ఎండి షఫీ రాచర్ల రాముకొడకండ్ల సదాంత్ పూజారి కుమార్ స్వామి పరికబండ్ల రమేష్ గట్టు చందు క్రాంతి శ్రీధర్ గోల రాజయ్య రాములు రాగం సతీష్ రాగం రాజు మహిళా నాయకురాలు చిట్టి రాధిక రాగం రాధిక సరిత స్వాతి తదితరులు స్థానికులు పిల్లలు పాల్గొన్నారు.



# 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహిద్దాం

## వికసిత భారతాన్ని నిర్మిద్దాం

## వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులతో కలిసి వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం ధర్మారంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరు దేశభక్తితో ఆగస్టు 15న మరియు జనవరి 26న మాత్రమే కాకుండా 365 రోజులు ఆ భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువతను ఉద్దేశించి, తాము దేశం పట్ల బాధ్యతతో ఉండాలని, క్రమశిక్షణ అలవర్చుకోవాలి అని, సమాజం పట్ల కొంత సేవ భావం బాధ్యత కల్గి ఉండాలని ఉన్నతమైన ఉత్తమ దేశ పౌరులు కావాలని కోరారు. జాతీయ పండుగల విశిష్టతను, స్వాతంత్ర్య సాధనలో ఆనాటి ఎంతో మంది వీరుల త్యాగాలు ఈనాటి మన దేశ స్వేచ్ఛ యొక్క మూల ధనము అని గుర్తు చేశారు. ప్రజలందరూ ఎంతో చిత్త శుద్ధి తో జాతీయ గీతాళాపన చేసి మిఠాయిలు పంచుకొని పండగ చేసుకున్నారు. మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాలతో నడుస్తున్న మోదీ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు, ప్రజలకు సంబంధించిన అందరినీ కలుపుకొనిపోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు."మన సమష్టి విజయానికి మేం గర్విస్తున్నాము. అదే సమయంలో, వికసిత్ భారత్ ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. "దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, 'వికాస్‌వాద్'ను ప్రధాన స్రవంతిలోకి మోడీ తీసుకువచ్చారని, 2014లో భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, 'దేశం ఫస్ట్' తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్ అని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం గౌరవ ప్రధానమంత్రి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు, అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు, ఆపరేషన్ సిందూర్లో మన బలగాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం, మన బలగాలు సరిహద్దు అవతల ఉన్న ఉగ్రవాద శిబిరాలను అత్యంత ఖచ్చితత్వంతో ధ్వంసం చేయడం అద్భుతం, ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త ఒరవడిని సృష్టించింది అని వ్యాఖ్యానించారు. దేశంలోనే అత్యున్నతమైన పదవిని మహిళకు కట్టబెట్టి, ప్రధాని మోదీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంలో ముద్రలోన్లు, ఉజ్వల గ్యాస్ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రవేశపెట్టారన్నారు. ముస్లిం మహిళలకు త్రిపుల్ తలాక్ రద్దు చేసి వారి సంక్షేమం కోసం కృషి చేశారని వివరించారు. మహిళలు అన్నింటా ముందుండాలనే లక్ష్యంతో మోడీ సర్కార్ నారీ శక్తి వందన్ ను తీసుకొచ్చిందన్నారు. విద్యా, ఉద్యోగం ఇలా అన్నింటిలో మహిళలు చరిత్ర సృష్టించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. నారీ శక్తి వందన్ చట్టం విధాన, చట్టాల రూపకల్పనలో మహిళల భాగస్వామ్యానికి ప్రధాన అవరోధాన్ని తొలగిస్తుందని, సమ్మిళిత పాలన యొక్క కొత్త శకాన్ని తెరపైకి తెస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్ప, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నోముల రతన్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, బిజెపి నాయకులు మహమ్మద్ రఫీ,ముంద్రాతి వెంకటేశ్వర్లు, కోమాకుల నాగరాజు, బండి సుజాత, గోదాసి అశ్విన్, బొడ్డు రాకేష్, 16వ డివిజన్ అధ్యక్షురాలు జలిగపు ప్రసన్న, గబ్బెట ప్రవీణ్, సురేందర్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఓరుగల్లులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రసంగం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆహ్వానితులైన నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థులకు, స్వాతంత్ర్య సమర యోధులకు, ఉద్యమకారులకు నా హృదయపూర్వక 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రిగా నేడు ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం నాకెంతో ఆనందంగా ఉంది. స్వాతంత్ర్య సాధనలో ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చి తమ సర్వస్వాన్ని త్యాగం చేసి దేశ భక్తికి ప్రతీకగా నిలిచిన ఆనాటి నిస్వార్థ త్యాగమూర్తులకు శిరస్సు వంచి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నాను.నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, యువత బలిదానాలు, విద్యార్థుల అలుపెరగని పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇరవై నెలల క్రితం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం యువత, మహిళలు, రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోంది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలతో తెలంగాణ నమూనా నేడు దేశం మొత్తానికే ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ, మేము ప్రమాణస్వీకారం చేసిన నాడే చెప్పాం. మేము పాలకులం కాదు... సేవకులమని. నాటి నుంచీ నేటివరకూ అదేమాటకు కట్టుబడి ఉన్నాం. ప్రజాశ్రేయస్సే ప్రథమ కర్తవ్యంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నాం. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి కట్టబెట్టిన అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టకుండా అధికార పీఠం హోదాగా భావించకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ జవాబుదారీతనంతో ఉంటున్నాం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత గత దశాబ్ద కాలంలో రాష్ట్రం ఆశించిన పురోభివృద్ధి సాధించలేదు. పైగా సంక్షేమం సన్నగిల్లింది. రాష్ట్రం అప్పులపాలైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లలో విధ్వంసమైన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ గత పాలకులు సృష్టించిన సవాళ్లన్నింటినీ ఎదుర్కొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను క్రమక్రమంగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. తెలంగాణ రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి, లక్ష్యాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. 047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుంది. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీ తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు సిద్ధం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్– 2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అదే విధంగా 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలన్న ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం .గత పదేళ్ల కాలంలో మహిళలకు వడ్డీలేని రుణాల పథకం పూర్తిగా నిర్వీర్యమైంది. ప్రజా ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో 67 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రెండు విడతలుగా సుమారు 900 కోట్ల రూపాయిలను వడ్డీల రూపంలో చెల్లించింది. ప్రతి సంవత్సరం వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు 20 వేల కోట్ల రూపాయిలను రుణంగా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొదటి సంవత్సరంలో 21,500 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం. 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, పెట్రోలు బంకుల నిర్వహణ, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 17 రకాల వ్యాపారాలను గుర్తించి ఆర్థికంగా సహాయం చేస్తూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దుతున్నాం. మాదాపూర్‌లోని శిల్పారామంలో వంద ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు, స్కూలు యూనిఫారాలు కుట్టుపని మహిళలకు అప్పగించాం. రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. అధికారంలోకి వచ్చిన 2 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించుకున్నాం. అప్పటి నుంచి ఇప్పటి వరకు 20 మాసాల్లో 200 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు జరిగాయి. ఆర్టీసీకి దాదాపు ఏడువేల కోట్ల రూపాయిల ఆదాయాన్ని ఆర్జించింది. మహాలక్ష్మి పథకంతో ఆడబిడ్డలపై ఆర్థిక భారం తగ్గింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమేకాదు ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాన్ని చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెక్కివ్వాలని నిర్ణయించాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములుగా చేస్తున్నాం.

రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలంటే రైతన్నలకు తగిన ప్రోత్సాహకాలను కల్పించాలనే సంకల్పంతో రెండు విధాలుగా చేయూత అందిస్తున్నాం. ఒకటి పెట్టుబడి సమస్య లేకుండా చూడడం, మరొకటి వారు పండించిన పంటకు భద్రత కల్పిస్తూ వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధరలు దక్కేలా చేయడం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా దేశ వ్యవసాయ చరిత్రలో నిల్చిపోయేలా ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల చొప్పున రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25 లక్షల మంది రైతులకు సుమారు 21 వేల కోట్ల రూపాయిలు రుణ మాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. వ్యవసాయ యోగ్యమైన భూమికి ఎటువంటి పరిమితులు లేకుండా రైతుభరోసా పథకం కింద రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరాకు 10 వేల రూపాయల నుంచి 12 వేల రూపాయలకు రైతుభరోసా కింద అందించాం.. వరి ధాన్యానికి కనీస మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయిలు బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి భారీగా పెరుగుతోంది. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, రైతులు దళారీల బారిన పడకుండా చూస్తున్నాం. ఈ ఏడాది వానాకాలంలో యాసంగి సీజన్లో 8 వేల కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు 28 వేల కోట్ల రూపాయిల విలువ చేసే ఒక కోటి 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోంది. రెండు సీజన్లలో కలిపి 2 కోట్ల 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయిల చొప్పున పరిహారం ఇస్తున్నాం.. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఏడాదిన్నర లోపు రైతుల సంక్షేమానికి 1 లక్షా 4వేల కోట్లు ఖర్చుచేసిన రైతన్న ప్రభుత్వం ఇది. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. పదేళ్ల పాటు ఈ రాష్ట్రాన్ని పాలించిన గత పాలకులు మహా అద్భుతాలు చేశామని, ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని గొప్పలు చెప్పుకున్నారు. కానీ వాస్తవానికి రీడిజైన్ పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడింది. దీనికి చక్కటి ఉదాహరణ.. ఈ జిల్లాకు పక్కనే ఉన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిస్థితి ఏమైందో ఈ వరంగల్ వాసులకు బాగా తెలుసు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఈ ప్రాంతానికి ప్రధానంగా సాగు, తాగునీరు అందించే దేవాదుల ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఈ ఇందిరమ్మ ప్రభుత్వం 2026 డిసెంబర్ లోగా పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

పేదలకు ఆహార భద్రత కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పేదలకు ప్రభుత్వం నెలనెలా ఇచ్చే రేషన్ బియ్యమే ప్రధాన ఆహారం. ఈ బియ్యం తీసుకోవాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పేదలు ఉచిత బియ్యం దొరకక నానా అగచాట్లు పడాల్సివచ్చింది. ప్రతీ సంవత్సరం వివాహాలు జరగడం, కొత్తగా కుటుంబాలు ఏర్పడడం, వారికి పిల్లలు పుట్టడం జరుగుతోంది. అటువంటి వారికి రేషన్ కార్డులు ఇవ్వకపోతే ఉచిత బియ్యం అందే పరిస్థితి లేదు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ఎంతో మంది పేదలు కొత్తరేషన్ కార్డుల కోసం ఆశగా వేచి చూసినా గత ప్రభుత్వం వారిని పట్టించుకోలేదు. కనీసం పుట్టిన పిల్లలను, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను కూడా రేషన్ కార్డుల్లో నమోదు చేయలేదు. ప్రజల ఆకాంక్షలను గుర్తించిన ప్రజాప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు అదనపు కుటుంబ సభ్యుల పేర్లను కూడా నమోదు చేయడం జరిగింది. కొత్తగా ఏడు లక్షల రేషన్ కార్డులను ఇవ్వడంతోపాటు 17 లక్షల మంది పేర్లను రేషన్ కార్డుల్లో నమోదు చేయడం జరిగింది. ప్రతినెలా మూడు కోట్ల పది లక్షల మందికి రెండు లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం. పేదలకు కడుపునిండా భోజనం అందించాలన్న సంకల్పంతో దొడ్డు బియ్యం స్థానంలో ఈ ఏడాది ఉగాది నుంచి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం. భూమి అనేది ఒక స్థిరాస్తి మాత్రమే కాదు. అది ఒక భావోద్వేగం. భూమితో ఉన్న అనుబంధం కన్నతల్లితో సొంత ఊరితో ఉన్న అనుబంధంతో సమానం. ఒక వ్యక్తి తన భూమిని కోల్పోయినప్పుడు తన అస్తిత్వాన్ని పోగొట్టుకున్నట్లు భావిస్తాడు. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల సామాన్యులకు తీరని వేదన మిగిలింది. తరతరాలుగా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు చేసుకున్న దరఖాస్తులను కూడా పరిష్కరించలేని దుస్థితి అప్పటిలో ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజలు కోరిన భూ వివాదాలు లేని తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ఏప్రిల్ 14వ తేదీన భూభారతి చట్టాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగింది. మూడు విడతలుగా రాష్ట్రంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తున్నాం. ఈ వరంగల్ జిల్లాలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని హామీ ఇస్తున్నాం. ఆనాటి ముఖ్యమంత్రి గారు చెప్పే వినలేదన్న కోపంతో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారు. రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులను నియమిస్తున్నాం. వీరి సేవలు ఈ జిల్లాలో కూడా అందుబాటులోకి వస్తాయి. రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుంది. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వం లక్ష్యం నెరవేరాలంటే ఇప్పుడున్న సర్వేయర్లకు అదనంగా మరికొంతమంది సర్వేయర్లు అవసరమవుతారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మొదటి దశలో ఆరువేల మంది లైసెన్స్ సర్వేయర్లను తీసుకోవడం, మరోవైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీ చేయడం ఇంకొక వైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల ఈ జిల్లాలో కూడా భూ సమస్యలకు మార్గం సుగమం కానుంది. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి రెవెన్యూ శాఖలో భాగమైన స్టాంప్స్ %రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టాం. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. మరింత సమర్థవంతమైన సేవలు అందించడానికి వీలుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించి అత్యాధునిక సౌకర్యాలతో మొదటి విడతలో హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించబోతున్నాం. నిజాం కాలం నుంచి నక్షాలు లేని 413 గ్రామాలను గత ప్రభుత్వం పది సంవత్సరాలలో పట్టించుకోలేదు. దశాబ్దాల నాటి ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాల్లో విజయవంతంగా సర్వే నిర్వహించాం. త్వరలో మిగిలిన గ్రామాల్లో కూడా ప్రారంభిస్తాం.రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయంగా జరిపిన కులగణన సర్వేలో బీసీలు 56.36 శాతం ఉన్నట్లు తేలింది. ఈ సంఖ్య ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో ఆమోదించిన బిల్లును పార్లమెంటులో ఆమోదింపచేయాల్సిందిగా కోరుతూ కేంద్రానికి పంపించడం జరిగింది. అలాగే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి తీసుకువచ్చిన ఆర్డినెన్స్ ను రాష్ట్ర కేబినెట్ ఆమోదించి గవర్నర్ గారి ఆమోదానికి పంపించడం జరిగింది. ఎస్సీవర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటాలకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపగలిగింది. సంక్షేమంతోపాటు సామాజికన్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ.ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వానికి నిజమైన నిర్మాతలు, మన ఇందిరమ్మ ప్రభుత్వం వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేస్తోంది. దశాబ్ద కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ నిరుద్యోగుల కలలను సాకారం చేస్తున్నాం. 20 మాసాల కాలంలోనే 60 వేల మందికి పైగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేశాం. ఈ వరంగల్ జిల్లాలో కూడా ఎంతోమంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని చెప్పడానికి గర్వపడుతున్నాను. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నాం. పారిశ్రామిక విధానాలను మరింత మెరుగుపర్చుకుంటూ తెలంగాణను పెట్టుబడులకు నిలయంగా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయిల పెట్టుబడులను




సాధించుకోగలిగాం. ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం.

తెలంగాణలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సమస్యలను పరిష్కరించేందుకు రూపొందించిన ఎం.ఎస్.ఎం.ఈ పాలసీ–2024 మేరకు రానున్న ఐదేళ్లలో సుమారు నాలుగు వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేసి పరిశ్రమలను స్థాపించబోతున్నాం. దీనిద్వారా ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు మరింత పెరగనున్నాయి. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కింద సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికీ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా యువతలో నైపుణ్యాన్ని మెరుగు పరుస్తున్నాం. ఐటిఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా తీర్చి దిద్దుతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా కుల మతాలకు అతీతంగా ఒకే ప్రాంగణంలో కలిసిమెలిసి చదువుకొనే విధంగా, సకల సౌకర్యాలతో 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 15,600 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. విధి నిర్వహణలో కాలం గడుపుతూ, పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి సారించ లేకపోతున్న పోలీసు సోదరుల పిల్లలకు మంచి విద్యావకాశాలు కల్పించే లక్ష్యంతో హైదరాబాద్ లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటు చేశాం. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యారంగానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. ఉపాధ్యాయుల నియామకం అమ్మ ఆదర్శకమిటీల ద్వారా సమయానికి పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ చేస్తున్నాం. పాఠశాలలు తెరవడానికి ముందే అవసరమైన వసతులు కల్పిస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాల్లో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో గతంలో ఎన్నడూ లేనంతగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం.

ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయిలకు పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా 1402 ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల 108 ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చడం జరిగింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు సుమారు 11 లక్షల మందికి చికిత్స అందించడం జరిగింది వరంగల్ జిల్లా ప్రగతి నివేదిక చారిత్రాత్మక వరంగల్ నగర వరంగల్ లో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయ భవనం (కలెక్టరేట్) పనులు శరవేగంగా పూర్తి చేస్తాం.

వరంగల్ జిల్లాలోని ప్రతిష్టాత్మకమైన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పనులను చిత్తశుద్ధితో అన్ని హంగులతో త్వరలోనే పూర్తి చేస్తాం. గత కొన్ని రోజులుగా మా ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఇప్పటికే కొన్ని కంపెనీలు వచ్చాయి. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో కూడా కొన్ని కంపెనీలు ఇక్కడికి రావడానికి అంగీకరించాయి.వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి దాదాపు 26 లక్షల మొక్కలు నాటి 101 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగింది. ఈ ఏడాది దాదాపు 31 లక్షల మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం.పాకాల బయో డైవర్సిటీ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతున్నది. భద్రకాళి ఆలయం చుట్టూ మాడ వీధులు, రాజ గోపురాల పనులు చురుకుగా సాగుతున్నాయి .

వరంగల్ జిల్లాలో మహాలక్ష్మి పథకం కింద కోట్లాది మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని, గృహలక్ష్మి పథకం ద్వారా వేలాదిమంది మహిళలు ఉచిత సిలిండర్ల పథకాన్ని, గృహ జ్యోతి పథకం కింద లక్ష మందికి పైగా కుటుంబాలు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ను ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకు లింకేజీ కింద 7933 స్వశక్తి మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి 475 కోట్ల రుణాలు మంజూరు చేసి రికార్డ్ చేసినందుకు గాను వరంగల్ జిల్లాకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

75 వేల వ్యవసాయ బావులకు 24 గంటల ఉచిత విద్యుత్ అలాగే 250 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నాం. ఖరీఫ్ సీజన్కు సంబంధించి విత్తనాలు, ఎరువులు తగినంతగా స్టాక్ అందుబాటులో ఉంచి నకిలీ విత్తన, ఎరువుల కొరత అరికట్టుటకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో ఈ ఏడది దాదాపు ఐదు వేల ఎకరాలలో పామ్ ఆయిల్ తోటలు లక్ష్యంగా సాగుతున్నాం. మత్స్య శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 11 వేల టన్నుల చేపలు, రొయ్యలు ఉత్పత్తి చేశాం. రిజర్వాయర్, మధ్యతరహా చెరువులలో 82 లక్షల చేప పిల్లలను వేసి దాదాపు 16 వేల మంది మత్స్య కారులకు లబ్ది చేకూర్చాం.మార్పు రావాలని ఈ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజానీకం ఎన్నుకుంది. వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఈ ఫలాలు భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా మంత్రులందరం రాష్ట్ర ప్రజల బాగోగుల కోసం చిత్తశుద్ధితో నిత్యం మీతోనే ఉండి మీకు అండగా ఉంటామని ఈ 79వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి, రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్కకి, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కి, గౌరవ గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కి, పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసనసభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, న్యాయమూర్తులకు, సిటీ పోలీస్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కి, జిల్లా అధికారులకు, తెలంగాణ ఉద్యమకారులకు, మీడియా ప్రతినిధులకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## హనుమకొండ పెరేడ్ మైదానంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హనుమకొండ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమర యోధులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్వాడి స్కూల్ లో ఈ కేవైసీ రద్దు చేయాలి

### - ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 15 :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు ఫేస్ క్యాప్చర్ ని రద్దు చేయాలని ఈ కేవైసీ ని కూడా రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఈ కేవైసీ నిర్వహించడంతో ఫేస్ క్యాప్చరింగ్ చేయడంతో ఫోన్ లైన్ ఫోన్ అవ్వైన్ పనిచేయకపోవడంతో వారికి



సంబంధించిన ఫేస్ క్యాప్చరింగ్ అప్లోడ్ కాకపోవడంతో బెనిఫిషర్స్ గాని అంగన్వాడీ టీచర్స్ గాని చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు వీటిని ప్రభుత్వం రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 18000 ఇస్తామని హామీ ఇచ్చారు వెంటనే అమలు చేయాలని అన్నారు రిటైర్మెంట్ వారికి డబ్బులు వెంటనే ఇవ్వాలని అన్నారు ఈ కేవైసీ పేరుతో అధికార వేధింపులు ఆపాలన్నారు గ్రౌండ్ లెవెల్ లో అవ్వైన్ రాకడ పోవడంతో బెనిఫిషర్స్ చాలా ఇబ్బందికరంగా అక్కడున్న సిబ్బందితో గొడవ కూడా దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు మాకు వచ్చే బెనిఫిట్ ఇవ్వకుండా సరే కానీ ఇలాంటి ఇబ్బంది మాకు వద్దు అని కూడా అంగన్వాడీ టీచర్లతో బెనిఫిషర్స్ కూడా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే ఈ కేవలం రద్దు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# జిల్లాలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించిన వ్యవసాయ రైతు కమిషనర్ ఎం.కోదండ రెడ్డి
- మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వ లక్ష్యం
- ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ప్రపంచంలోనే గుర్తింపు.
- కాంగ్రెస్ ప్రజా పాలనలో 1.13 లక్షల కోట్లు రైతుల కోసం వ్యయం
- కన్నుల పండుగగా కామారెడ్డిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ప్రపంచంలోనే అత్యంత ప్రజాదారణ పొందిన పథకంగా గుర్తింపు పొందిందని కాంగ్రెస్ ప్రజాపాలనలో 1.12 లక్షల కోట్ల రూపాయలు రైతన్న కోసం ఖర్చు చేశామని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో కన్నుల పండుగగా నిర్వహించారు. దేశ, రాష్ట్ర ఆచార వ్యవహారాలను ప్రతిబింబిస్తూ విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సిఇ ఇ ఆర్ అప్లికేషన్ ద్వారా 2427 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి నాలుగు కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు అప్పగించామని రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరణాల తగ్గుదలకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణను కోదండ రెడ్డి అభినందించారు. ఏడు నెలల కాలంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా 44 రోడ్డు ప్రమాద మరణాలను అరికట్టారన్నారు. రైతుల, మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు పెద్దపీట వేస్తుందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల తో స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి సర్కారు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ ఆమోదం చేసిందన్నారు. పంద్రాగస్టు వేడుకలలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాల్వంచ జిల్లా పరిషత్ విద్యార్థినులు చేసిన నెత్తురు మరిగించి ఎత్తురా జెండా త్రిబుల్ ఆర్ సినిమా పాట ఆకట్టుకుంది. జంగంపల్లి జ్యోతిబా పూలే విద్యార్థినులు వందేమాతరం నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఎస్పీఆర్ విద్యార్థులు చేసిన పారే గోదావరి నృత్యం, బాన్సువాడ ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినుల గిరిజన సంస్కృతి నృత్యం, భారతదేశ రాష్ట్రాల ఆచార వ్యవహారాలను కన్నులకు కట్టినట్టు చేసిన డ్యాన్సులు, పంజాబ్ బల్లే బల్లే నృత్యం ఆకట్టుకుంది.సన్న బియ్యం పంపిణీలో 13 వేల కోట్ల ఖర్చుతో 3 వేలతో మందికి ఆహార భద్రత కల్పించామన్నారు. ఆత్మగౌరానికి ప్రతీకగా 10 ఏళ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసామన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో 25 లక్షల రైతులకు రైతు రుణమాఫీ చేపట్టి దేశంలో కొత్త చరిత్ర కాంగ్రెస్ రచించింది అన్నారు. రైతు భరోసా కు 9 వేల కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. 7 వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి సన్న బియ్యం కు 500 రూపాయల బోనస్ చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో 1.13 లక్షల కోట్ల రూపాయలు రైతులకు ఖర్చు చేశామన్నారు. 22 వేల కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్లతో బిల్లును అసెంబ్లీ ఆమోదించి ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ప్రపంచంలో పేరుగాంచిన స్కీముగా ప్రజల్లో గుర్తింపు పొందిందన్నారు. మహత్తరంగా తెలంగాణ రైజింగ్ బి2047 తెలంగాణను ప్రపంచ వేదికపై గర్వంగా నిలబెడుతుందన్నారు. గత యాసంగిలో జిల్లాలో 887 కోట్ల రూపాయలు 73 వేల మంది రైతుల ఖాతాలో వడ్ల డబ్బులు జమ చేశామన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద 169 కోట్ల రూపాయలతో 154 యూనిట్ల ద్వారా వివిధ వ్యాపార సంస్థలను మహిళల కోసం నెలకొల్పామన్నారు. 818 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ,స్త్రీ నిధి కింద మహిళా సంఘాలకు రుణాలు అందించమన్నారు. ప్రతినెల 1.62 లక్షల మందికి చేయూత పింఛన్ల కోసం 36 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో మూసివేసిన ఐదు ప్రభుత్వ బడులను తిరిగి ప్రారంభించామన్నారు. వన మహోత్సవం కింద జిల్లాలో 24 లక్షల మొక్కలు నాటమన్నారు. భూభారతిలో జిల్లా రైతుల నుండి 36వేల దరఖాస్తులు స్వీకరించి ఆమోదయోగ్యమైన 977 కేసులను పరిష్కరించామన్నారు. మిగతా భూభారతి దరఖాస్తులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామనీ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి స్పష్టం చేశారు. బిచ్కుందను కొత్త మున్సిపల్ గా ప్రభుత్వం గుర్తించిందని, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీలలో 100 రోజుల ప్రత్యేక కార్యచరణ చేపట్టి సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. అమృత్ పథకంలో మూడు మున్సిపల్ లో 180 కోట్ల రూపాయలతో నీటి సరఫరా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి అన్నారు. 7 నెలల కాలంలో రోడ్డు ప్రమాదాలు నివారణ యాక్షన్ పోలీస్ శాఖ చేపట్టిందని 44 మరణాలను తగ్గించారని కోదండ రెడ్డి ప్రశంసించారు. కామారెడ్డి జిల్లాలో నేర రహిత సమాజంగా మార్చడానికి మనందరం సహకరించాలని సూచించారు.కామారెడ్డి పంద్రాగస్టు వేడుకలలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఏఎస్పి చైతన్య రెడ్డి, డిఎఫ్ఓ నికిత , ఆర్డిఓ వీణ, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తల్లిదండ్రులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేరుశెనగ గింజ పై జాతీయ పతాకం మైక్రో ఆర్టిస్ట్ రాథోడ్ లతశ్రీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని పోచారం తండాకు చెందిన మైక్రో ఆర్టిస్ట్ రాథోడ్ లశ్రీ ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవాన్నీ పురస్కరించుకొని వేరుశెనగ గింజ పై జాతీయ పథకాన్ని మరియు భారత దేశ పటాన్ని రూపొందించింది. కేంద్రం ప్రభుత్వం సూచించిన "హర్ ఘర్ తిరంగా" అనే నినాదం స్ఫూర్తితో ఈ మైక్రో ఆర్ట్ ను రూపొంచించినట్టు లతశ్రీ తెలిపారు.



## తప్పిపోయిన అమ్మాయిని అప్పగించిన పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణం లో గురువారం నాడు ఆర్ బి నగర్ కు చెందిన కడమంచి జానకి తన యొక్క నాలుగు సంవత్సరముల అమ్మాయి లాస్యను ఇంటి వద్ద ఉంచి తన భర్త నరసింహులు తో పాటు బయటికి వెళ్ళగా పాప ఇంట్లో ఎవరు లేరు అని భయపడి వారికోసం వెతుక్కుంటూ ఇంటి నుంచి బయటికి వెళ్లి పోయినది. ఇట్టి విషయం గ్రహించిన తల్లిదండ్రులు కడమంచి జానకి మరియు నరసింహులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన కామారెడ్డి పట్టణ సిఐ నరహరి మరియు ఎస్ఐ నరేష్ ,సిబ్బంది అశ్విని , భాను వెంటనే స్పందించి పాప యొక్క ఆచూకీ కనుక్కొని ఒక పాల వ్యాపారి సహాయంతో సమాచారం సేకరించి వెంటనే లాస్య నాలుగు సంవత్సరంల పాపను వారి తల్లిదండ్రులు కడమంచి లక్ష్మి మరియు నర్సింహులకు అప్పగించారు. తప్పిపోయిన తమ పాప ఆచూకి తెలుసుకొని వెంటనే అప్పగించిన కామారెడ్డి పోలీసులకు ధన్యవాదాలు తెలిపినారు.

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి నగదు పురస్కారం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చెరకు శరత్ కుమార్ గత విద్యా సంవత్సరంలో కళాశాల లో అత్యధిక మార్కులు సాధించిన కుమారి జోగం రేణుశ్రీ విద్యార్థినినీ నగదు పురస్కారంతో సత్కరించారు. ఈ విద్యార్థిని ఎంపీసీలో 1000 మార్కులకు గాను 980 మార్కులు అత్యధికంగా సాధించారు తెలంగాణ ఎఅఫ్ సెట్ లో మంచి ర్యాంకు సాధించి సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతుంది. తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రెటరీ(అకాడమిక్స్), శ్రీమతి వసుంధర ప్రత్యేకంగా రూపాయలు1116 లు పురస్కారాన్ని అందించారు. కళాశాల అధ్యాపక బృందం అందరూ ప్రోత్సాహంగా 4000 రూపాయలు ప్రోత్సాహకంగా అందించారు ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల డీఐఈఓ శ్రీనివాస్ మరియు వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్ అంజయ్య దేవయ్య మహేందర్ రవీందర్ జై భారత్ రెడ్డి మహేందర్ రెడ్డి గోపి సంతోష్ అశోక్ వెంకటేశ్వర్లు నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న అరుణ లతా మంగ జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య రాజు లక్ష్మి తదితరులు అభినందించారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దేశ వ్యాప్తంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జవహర్ లాల్ నెహ్రూ అనేక మంది కలసి అనేక పోరాటాలు చేసి స్వతంత్రన్నీ సాదించుకున్నాం స్వాతంత్రం వచ్చాక దేశంలో అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసింది ఇందిరమ్మ ఇళ్ళు గరిబి హఠావో బ్యాంక్ ల జాతీయకరణ గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశారు రాజీవ్ గాంధీ పీవీ నరసింహారావు మన్మోహన్ సింగ్ వంటి వారి నాయకత్వంలో దేశంలోని ఆర్థిక వ్యవస్థ గాడిలో పెట్టడం జరిగింది నాలుగు కోట్ల మంది స్వరాష్ట్ర ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ నిజం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుంది ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం..



## హమాలీ కార్యాలయం నందు 79 వ స్వాతంత్ర్య జాతీయ పతాకం ఆవిష్కరణ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పొలాస నరేందర్ గౌరవ అధ్యక్షులు మండల హమాలీ కార్మిక సంఘం వేములవాడ 79' వ భారత స్వాతంత్ర్య దినోత్సవం శుభసంధర్భంగా వేములవాడ బై పాస్ రోడ్డులోని హమాలీ కార్మిక కార్యాలయం ముందున సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
బ్రిటీష్ వారు వ్యాపారం కోసం మనదేశానికి వచ్చి 200 సం..మన దేశంలోనే ఆక్రమించుకొని,మననమన దేశ సంపదను బ్రిటీష్ దేశానికి తరలించవద్దని మన దేశం విడిచి వెళ్లాలని ఎంతో మంది మహాను బావులు పోరాటాలు చేసి పోరాటంలో వారి ప్రానాలను భార్య పిల్లలను ఆస్తులను కోల్పోవడమే కాకుండా చిత్రహింసలకు గురైనారని ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గినారని బ్రిటిష్ వారి లాటీలకు తూటాలకు ఎదురు నిలిచి 15 ఆగష్టు 1947 న మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహానుభావుల కృషిని త్యాగాలను పొలాస నరేందర్ కొనియాడారు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన బడుగు బలహనవర్గాలకు అట్టడుగు వర్గాల వారికి దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి అందాలని అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన మహనీయుల కళలు ఆశయాలు నెరవేరుతాయని నరేందర్ అన్నారు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పొలాస నరేందర్ సంఘ గౌరవ అధ్యక్షులతోపాటుగా హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు గజ్జెల శేఖర్ ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య సంఘ నాయకులు ముక్కెర స్వామి శంకర్ రాజయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు - పీకే నరేష్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

మాజీ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి గారు అన్న సాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించినటువంటి స్వతంత్ర వేడుకలు పాల్గొని గత సంవత్సరం 10వ తరగతిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి శాలువాతో వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. నరేష్ పీకే గారు తన సొంత ఖర్చుతో వారికి ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల 10వ తరగతిలో మొదటి ర్యాంక్ %వీ%, అమూల్య 519/ 600, రెండవ స్థానం %ఎష్ట%, శ్రీ వర్ష 503/600, మూడవ ర్యాంక్ %చీ% ,శృతి 497/600 సాధించిన వారికి ప్రశంస పత్రాలు అందజేస్తూ శాలువాతో పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విగ్నేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్న సేవలో దసరా సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం దసరా సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేద పండితులు వారిని ఆశీర్వదించి వారికి ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ శేష వస్త్రం కప్పి ప్రసాదం అందజేశారు మీడియాతో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ హీరో నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్నానని అది పూర్తికాగానే మెగాస్టార్ చిరంజీవితో సినిమా ఉందన్నారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సంవత్సరానికి రెండు సార్లు దర్శించుకుంటానని స్వామి వారి ఆలయం అభివృద్ధి బాగా జరిగిందని స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందని అన్నారు ఇచ్చుట ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ మ్యాన రాంప్రసాద్ జెండా ఆవిష్కరించడం జరిగింది మోటారు మధు మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన కొందరిని మాత్రమే ప్రపంచానికి తెలపడం జరిగిందని దేశం కోసం తమ యొక్క జీవితాలను అర్పించారని తెలియజేశారు అదేవిధంగా నరహరి మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యం భారతదేశంలో ఇప్పుడు మనం అనుభవిస్తున్నామని ఈ వచ్చినటువంటి స్వాతంత్ర్యాన్ని మనం ఇకముందు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా మన దేశ గౌరవాన్ని కాపాడాలని తెలియజేయడం జరిగింది అలాగే గోపాల్ ఆచార్య మాట్లాడుతూ మనం మన దేశానికే స్వాతంత్రం వచ్చింది కానీ మనం ఇంకా కూడా ప్రస్తుతం బ్రిటిష్ వాళ్ళు పరిపాలించినప్పటి నుండి అప్పుడైతే ఏ రకమైనటువంటి వస్తువులను ఉపయోగించామో ఆ విదేశీ వస్తువులనే వాడుతూ విదేశాలకే లాభం చేకూర్చేలా చేస్తున్నాం కానీ మనకు స్వాతంత్ర్య దినోత్సవం మన యొక్క స్వదేశీ వస్తువులను వాడుకుంటూ మన దేశం యొక్క ఆర్థిక పరిస్థితిని ముందు ముందు రాబోయే రోజులలో పెంచుకోవాలని స్వదేశీ వస్తువులనే వాడాలని విదేశీ వస్తువులను వాడకుండా చూసుకోవాలని తెలియజేయడం జరిగింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పాఠశాల కమిటీ సభ్యులు గత సంవత్సరం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి బహుమతి ఇవ్వడం జరిగింది కాగా ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి ఘర్షకుర్తి వెంకటేశ్వర్లు వర్షాల కార్యదర్శి మోటూరు మధు మంచాల కైలాసం మరియు నెమలికొండ నరహరి గోపాల్ అదే విధంగా సాయి విద్యార్థులు ఆచార్యులు మాతాజీలు పూర్వ విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు మ్యాన రాంప్రసాద్ తెలిపారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 21 డివిజన్ కాశీ బుగ్గ లోతుకుంట లో నేడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండా దంపతులకు నమ్మిన బంటు ఐన నల్గొండ.రమేష్ ఆధ్వర్యంలో త్రి వర్ణ పతాకం జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగిందని,ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కొమ్మల. సందీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా సినియర్ నాయకులు నీలం మధు, చెన్నమల్లు, కడారి లెనిన్, బొట్ల సదానంద%శీ%, ప్రదీప్, పుష్ప, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారని వారు తెలిపారు.



# వరంగల్ ప్రధాన బల్దియా కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

దేశ 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి జెండాను ఎగురవేసిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, గుండు చందన పూర్ణచందర్, సురేష్ జోషి, బస్వ రాజు కుమారస్వామి, అరుణ విక్టర్, చింతాకుల అనిల్ కుమార్, నల్ల స్వరూప రాణి రెడ్డి, జన్ను షిభా రాణి, పోశాల పద్మ స్వామి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహావతార్ నరసింహ కు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి ప్రశంసలు

## 225 నుండి300 కోట్ల వసూళ్ల దిశగా దూసుకెళ్తున్న నరసింహ సినిమా

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రశంసలందుకున్న మహావతార్ నరసింహ సినిమా రూ.225 కోట్ల వసూళ్లతో 300 కోట్ల దిశగా దూసుకెళ్తోంది.

రికార్డుల కలెక్షన్స్ కొల్లగొడుతున్న యానిమేటెడ్ మూవీ మహావతార్ నరసింహ చిత్రానికి ప్రముఖ ప్రవచన కర్త, ఏపీ ప్రభుత్వ నైతికత, విలువల సలహాదారు చాగంటి కోటేశ్వర్ రావు ప్రశంసలు అందించారు. శుక్రవారం నిర్మాత అల్లు అరవింద్, కె.ఐ. వర ప్రసాద్ రెడ్డితో కలిసి చాగంటి కోటేశ్వరరావు మహావతార్ నరసింహ సినిమాను థియేటర్ లో చూశారు. అనంతరం చాగంటి ఈ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. చిత్ర బృందం భక్త ప్రహ్లాద, నరసింహ స్వామి హిరణ్యాక్షుడి పురాణ కథను యానిమేటెడ్ సినిమాగా తీసినప్పటికి సహజంగా కనువిందు గా నిజంగా దైవిక అనుభవాన్ని అందించేలా రూపొందించారని ప్రశంసించారు.ఎక్కడా కూడా వాస్తవిక పురాణ కథకు అతిగా దూరం జరగకుండా నటీనటులు లేకుండా బొమ్మలతోనే సజీవంగా తీయడం అభినందనీయ విషయమని క్లైమాక్స్ అద్భుతంగా ఉందని నరసింహస్వామి దర్శనమైన అనూభూతికి అందించిందన్నారు. అన్ని వయసుల ప్రేక్షకులు కూడా దీనిని చూడవచ్చన్నారు. మహావతార్ నరసింహ ఇప్పటికే రూ.225కోట్లకు పైగా వసూళ్లను సాధించి రూ.300కోట్ల దిశగా సాగిపోతుండటం విశేషం.




# అంగరంగ వైభవంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త ( ఆగస్టు 15 ):**

ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధి దత్తాత్రేయ నగర్ కాలనీలో శుక్రవారం 79 వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో కాలనీ అధ్యక్షుడు డి రమేష్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ వేడుకలో ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షుడు పి శోభన్ , గౌరవ అధ్యక్షుడు యాదిరెడ్డి ,కోశాధికారి బి. కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు .



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

నీరుకుళ్ళ గ్రామంలో ముదిరాజ్ వైస్ చైర్మన్ నీలం రాజు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముదిరాజ్ సంఘం వైస్ చైర్మన్ నీలం రాజు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కల కుమారస్వామి పిఎ సిఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్ ఆర్షం కుమార్ స్వామి మానగాని సాంబమూర్తి కిన్నెర ప్రేమ్ చంద్ మానగాని రాజు న్యాతకాని ప్రదీప్ ఆర్షం పరమయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**

జగద్గిరిగుట్ట ఆర్ పి కాలనీలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎం.ఆర్.పి.ఎస్ తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ అశోక్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి కాలనీ వాసులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

## - నవాబు పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆగస్టు 15.79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర కాంగ్రెస్ నాయకులు అందరూ ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య జెండా ఎగరవేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మన దేశానికి ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రాన్ని తీసుకొచ్చి మన దేశానికి గర్వకారణం అని అన్నారు భారత దేశంలో ప్రతి పౌరుడు స్వాతంత్ర దినోత్సవాన్ని ఒక పండుగలాగా జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా. మహనీయులను స్మరించుకుంటూ 79 వ స్వాతంత్ర దినోత్సవ పండుగను ఘనంగా జరుపుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు స్వీట్లు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు. మేనేపల్లి శివప్రసాద్. శ్రీధర్. వట్టిమీద పల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి. గణపురం ప్రసాద్. తలారి శేఖర్ . సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి .రామకృష్ణ. ప్రభావతి. మంజుల. యాదగిరి. ముక్కు పరమేష్. లక్ష్మణ్ సంగమేశ్వర్. సురేష్ గౌడ్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మొదటి విడతగా లక్ష రూపాయలు

## - ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కళ్ళల్లో సంతోషం

**నీలగిరి వార్త ఆగస్టు 15 వనపర్తి జిల్లా**



పెబ్బేర్ మండల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా బేస్మెంట్ నిర్మాణం పూర్తి అయ్యి మొదటి విడత లక్ష రూపాయల బిల్లును పొందిన లబ్ధిదారురాలు ఎండి.గోరి బేగం మాలిక్ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు రావడం లేదని అపోహాలు సృష్టించి పేద ప్రజలకు ఇళ్లు లేకుండా చేసి మానసిక సంతోషం పొందుతున్న వారు ఈ సమాచారం చూసి అయినా బుద్ధి తెచ్చుకుని అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని దయ చేసి లబ్ధిదారులు అందరూ త్వరగా ఇంటి నిర్మాణ%శీ% చేసుకొని ఒక ఇంటి వారు కావాలని కోరుకుంటున్నారు.కొందరు మాటలు విని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఐదు లక్షల (5 లక్షల) రూపాయల సమయాన్ని వదులు కోవద్దని వారు కోరారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## - తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## - తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**నీలగిరి వార్త ఆగస్టు 15 వనపర్తి జిల్లా**

79వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ( శుక్రవారం) వనపర్తి జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీప్ వీప్ పట్టం మహేందర్ రెడ్డి జాతీయ పతాకా ఆవిష్కరణ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ గౌరవాన్ని వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలుతున్న సంక్షేమ పథకాల అభివృద్ధి సాధించిన లక్ష్యం పై ప్రగతి నివేదికను తెలంగాణ రైజింగ్ 2047 తో2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు జిల్లాలో సంక్షేమ పథకాల అభివృద్ధి చేసిన గురించి చదివి వినిపించారు.అనంతరం శాసన సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి. వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి.దేవరకద్ర స్థానిక శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.వనపర్తి జిల్లాఅదునపు ( రెవెన్యూ) కలెక్టర్ కె.కీమ్యానాయక్. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇన్చార్జ్ లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్.కలెక్టరేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్.వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## - యువకులు విద్యతోపాటు క్రీడపై కూడా ఆసక్తి కలిగి ఉండాలి

## - ప్రభుత్వపరమైన ఉద్యోగ సాధన కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి రంగాలను ఏర్పాటు చేసుకోవాలి

## - వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి

**నీలగిరి వార్త ఆగస్టు 15 వనపర్తి జిల్లా**

పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన క్రికెట్ కోచర్ శంకర్ పెబ్బేరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న స్పోర్ట్స్ షాపును శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యతోపాటు విద్యార్థులకు క్రీడపై కూడా పట్టుండాలని క్రికెట్ క్రీడల్లో తర్ఫ్యాజ్ నిచ్చే శంకర్ స్వయంగా తానే స్పోర్ట్స్ షాప్ ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ ను అభినందించారు.యువకులు ఉన్నత చదులతో పాటు ప్రభుత్వపరమైన ఉద్యోగ సాధన కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి రంగాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాములు,దయాకర్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,గంధం రాజశేఖర్,యుగంధర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు చంద్రకాంత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

: నవాబ్ పేట్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు బిజెపి మండల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి స్వాతంత్ర సమరయోధులు కలలుగన్న వికసితు భారత్ నిర్మాణంలో ప్రతి భారత పౌరుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సారా జగన్ గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు మండల నాయకులు మహేందర్ రెడ్డి,భీమ్ రెడీ, శివప్రభు,రాంరెడ్డి, కోట వేణుగోపాల్,రవీందర్,నర్సింలు,మల్లేశం,మహేందర్, దేవయ్య, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,రామచంద్రయ్య లక్ష్మణ్,నర్సింలు, రవీందర్ చారి, పద్మారావు, రాములు, శేఖర్ రెడ్డి, మధాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శ్రీకాంత్,ఆంజనేయులు, యువ మోర్చా నాయకులు శ్రీహరి గౌడ్,మణికంఠ రెడ్డి,మహేందర్ రెడ్డి, శివచందర్ రెడ్డి,ప్రభాకర్ చారి,వందేమాతరం, శివ,అరుణ్,మాణిక్యం, జంగయ్య, విఠలయ్య, శ్రీనివాస్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని

## - శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఎగురవేశారు. మొదటగా జిల్లా సాయుధ బలగాల గౌరవ వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సభాపతి మాట్లాడుతూ.. చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, రెండు శతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహత్తరమైన రోజు ఇదన్నారు. మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని, మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనము నిర్మించుకున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి గత ఏడాదిన్నరలోనే 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని అన్నారు. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాసిందని ఆయన అన్నారు.

జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాజీ పడలేదని ఆయన తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తుట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని,

ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయబడినదని స్పీకర్ తెలిపారు.

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తూ దీని కోసం ఏడాదికి 16 వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 10 వేల 885 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని, ఇప్పటివరకు బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేస్తుకున్న ఒక వెయ్యి 227 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 58 లక్షల రూపాయల చెల్లింపులు జరిగినట్లు ఆయన తెలిపారు.

గిరిజన సమూహాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి జిల్లాలోని చెంచు జాతి వారికి 520 ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం రాష్ట్ర ప్రభుత్వం విజయాలలో మరో మైలురాయని , ఈ పథకం కింద ఆడబిడ్డలకు 6 వేల 790 కోట్లు ఆదా అయ్యాయన్నారు. వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు సబ్సిడీపై కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 4 వేల 300 సిలిండర్లను పంపిణీ చేసినట్లు స్పీకర్ తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం జిల్లాలోని మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఇప్పటి వరకు 47 కోట్ల 93 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం అందజేసినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోందని అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించి 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పేదల మనసు తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఈ ఏడాది జులై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారని,

జిల్లాలో కొత్తగా 25 వేల 669 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2024%-%25 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 1 లక్ష 49 వేల 882 మంది రైతుల వివరాలు సేకరించి ఎల్ఐసి పాలసీలో నమోదు చేయబడిందని ఇప్పటివరకు 980 మంది రైతులు మరణించగా, ప్రతి రైతు మరణానికి సంబంధించి 5 లక్షల రూపాయల చొప్పున మొత్తం 49 కోట్ల రూపాయలు వారి కుటుంబ సభ్యుల నామినీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామని ఈ పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో గడిచిన ఏడాదిన్నర కాలంలో 25 వేల 45 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందుకు గాను 65 కోట్ల 29 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. సీఎంఆర్ పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో 9808 మంది లబ్దిదారులకు 56 కోట్ల 24 లక్షల 63 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయించడం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించడం, పెట్రోల్ బంక్ ల నిర్వహణ, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇప్పించడం వంటికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు . రాష్ట్రంలో ఆదిబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం మొత్తంగా 46 వేల 689 కోట్లను సమకూర్చిందని ఆయన పేర్కొన్నారు. తాండూరు పట్టణంలో అభివృద్ధి పనులు మరియు మౌళిక వసతుల కల్పనకు 7 కోట్ల 32 లక్షలతో అంచనాలు రూపొందించగా గత నెలలో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రైతుకు మద్దతు ధర చెల్లించుట గురించి వికారాబాద్ జిల్లాలో గత యాసంగిలో మొత్తం 13 వేల 877 మంది రైతుల నుండి 98 వేల 343 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 230 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందని అలాగే సన్న రకం వరి ధాన్యంకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో 58 వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యము కల్గిన 25 గోదాములు ఉన్నాయని, నాబార్డు స్కీం కింద మరో 40 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యము కల నూతన గోదాములు జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమ%-% కోసం తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి 30 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభించటం జరిగిందని, వికారాబాద్ పట్టణంలో రైతులు, వినియోగదారుల సౌకర్యం కోసం 50 లక్షలతో రైతు బజారు నిర్మాణం జరుగుతున్నదని ఆయన అన్నారు. అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేసిందని, కొడంగల్ లో మెడికల్, నర్సింగ్ మరియు ఫిజియోథెరపీ కాలేజీ నిర్మాణానికి 197 కోట్ల 50 లక్షలు మంజూరై పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, బాలుర వసతి గృహాలు, ఒక జూనియర్ కళాశాల, మూడు కాలేజీ హాస్టళ్లలో మొత్తం 3 వేల 737 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించుకుంటున్నామని, 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి నలుగురు గిరిజన విద్యార్థులకు డాక్టర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం కింద ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున మొత్తం 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకు తాండూరు, వికారాబాద్ మరియు మర్పల్లి ఐటిఐ లను టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చడానికి 23 కోట్లతో నిర్మిస్తున్న భవనాలు పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో భాగంగా జిల్లాలో 954 పాఠశాలల్లో 17 కోట్ల 55 లక్షలతో పనులు పూర్తి చేయడం జరిగిందని , 2025 - 26 విద్యా సంవత్సరమునకు గాను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయడ%-% జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం ఒక వెయ్యి పదకొండు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలవుతుందని ఈ పథకం క్రింద 93 వేల 151 విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 19 పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్య బోధనను ప్రారంభించడం జరిగిందని తెలిపారు . 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ జరిగిందని జిల్లాలో వివిధ శాఖలలో మొత్తం ఒక వెయ్యి 620 నూతన ఉద్యోగాలు నియామకాలు చేపట్టామని తెలియజేయుటకు సంతోషిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని 2025 ఏప్రిల్ 14వ తేదీ నుండి అమలులోకి తీసుకొచ్చిందని ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు సంబంధించిన 14000 భూ భారతి దరఖాస్తులు గాను 9500 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, మిగిలినవి పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో భాగంగా మొదటగా 236 రెవెన్యూ క్లస్టర్లకు గాను గ్రామ పాలన అధికారుల నియామకం జరుగుతోందని, భూ భారతి చట్టం-2025 క్రింద, భూ మార్పిడికి సంబంధించి సర్వే స్కెచ్ లు తయారుచేయుటకు జిల్లాలో 139 మంది అర్హులైన అభ్యర్థులకు మొదటి విడత శిక్షణ పూర్తి చేయడం జరిగిందని అంతే కాకుండ మరొక 128 మంది అర్హులైన అభ్యర్థులకు రెండో విడత క్రింద శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 496 మంది లబ్దిదారులకు 4 కోట్ల 96 లక్షలు పంపిణీ చేయడం జరిగిందని అలాగే షాది ముబారక్ పథకం కింద 111 మంది లబ్దిదారులకు ఒక కోటి 11 లక్షలు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 1,429 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించి 1,920 కిలోమీటర్ల పైప్ లైన్ వేసి మొత్తం 2 లక్షల 2 వేల 120 ఇళ్లకు నల్లాలను బిగించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. జిల్లాలో 55 కోట్ల రూపాయల వ్యయంతో 17 కొత్త 33/11 కె.వి. సబ్ స్టేషన్లు మంజూరు కాగా, తాండూర్, దౌల్తాబాద్ మండలాలలో 2 సబ్ స్టేషన్లు ఉపయోగంలోకి రాగా, మిగతావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 395 మంది రైతులు ఒక వెయ్యి 510 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేశారని, 2025-26 సంవత్సరంకి గాను 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఉండగా అందులో భాగంగా ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమును 615 ఎకరాల్లో 35,000 ఆయిల్ పామ్ మొక్కలు ఒకే రోజు జిల్లా వ్యాప్తంగా నాటడం జరిగిందని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా 2 లక్షల 55 వేల మొక్కలు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా నాటడం జరిగిందని, సూక్ష్మ నీటి పథకం ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్లను ప్రభుత్వం సబ్సిడీతో అవసరమైన రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని ఒక వెయ్యి 129 అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలు, చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక ఆహారం, కోడిగుడ్లు, పాలు ఇవ్వబడుతున్నాయని, జిల్లాలో కొత్తగా 51 అంగన్వాడీ భవనాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 91 మంది దివ్యాంగులకు లాప్ టాప్స్, మోటారు వెహికల్స్, వీల్చైర్స్, వినికిడి పరికరాలు, ట్రై సైకిల్స్ వంటి పరికరాలు పంపిణీ చేశారు, మరియు జనవరి 2025 నుండి ఇప్పటివరకు 18 మంది దివ్యాంగులకు 9 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించగా, మరో 25 యూనిట్లు మంజూరు చేయబడ్డాయన్నారు. జిల్లాలోని 19 మండలాలకు సంబంధించి 1 లక్ష 63 వేల 703 మహిళలతో 16 వేల 54 పొదుపు సంఘాలు, 657 గ్రామ సంఘాలు, 19 మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 468 సంఘాలకు 13 కోట్ల 82 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. చేయూత పథకం ద్వారా జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 695 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 24 కోట్ల 63 లక్షల రూపాయలు చెల్లించబడుతోందని ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద2025-26 సంవత్సరంలో 99.76 శాతం పనిదినాలను కల్పించడం ద్వారా వికారాబాద్ జిల్లా రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలిచిందని, జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో కలిపి మొత్తం 2 వేల 760 మహిళా సంఘాలు ఏర్పాటయ్యాయనిఇందులో 25 వేల 397 మంది మహిళలు సంఘ సభ్యులుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నాలుగు మునిసిపాలిటీల్లోని 152 మహిళా సంఘాలకు 19 కోట్ల 52 లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా లింకేజ్ ఆయన అన్నారు. 2023%-%24 మరియు 2024%-%25 ఆర్థిక సంవత్సరాల వడ్డీ రాయితీలో భాగంగా మొత్తం 2,640 మహిళా సంఘాలకు 3 కోట్ల 67 లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు .

జిల్లాలో పశు సంవర్ధక శాఖ ద్వారా పశువులలో సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని రకాల టీకాలు వేయడంతో పాటు అధిక పాల ఉత్పత్తిని ప్రోత్సహించే హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై



రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో వికారాబాద్ జిల్లాలోని 12 చెరువుల్లో మొత్తం 12 లక్షల 97 వేల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగిందని. 2025%-%26 సంవత్సరానికి, జిల్లాలోని 778 చెరువుల్లో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని స్పీకర్ తెలిపారు. జిల్లాలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు బస్తీ దవఖానాలు, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడం జరుగుతున్నదని, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఈ సంవత్సరము 4 లక్షల 27 వేల 955 మంది ఔట్ పేషెంట్లకు వైద్య సేవలు అందించడం జరిగిందని వ పట్టణంలో 300 పడకల జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం, పరిగి పట్టణం లోని 30 పడకల హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా శంకుస్థాపన చేయడం జరిగిందని తాండూరులో 250 పడకలతో జిల్లా ఆసుపత్రి, 150 పడకలతో మాతా శిశు హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను మాతా శిశు హాస్పిటల్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 1179 చిన్న, పెద్ద చెరువులు ఉండగా కోట్ పల్లి వాగు ప్రాజెక్ట్ ఆధునీకరణకు 90 కోట్లు, జుంటుపల్లి వాగు ప్రాజెక్ట్ కు 12 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, జిల్లాకు సాగునీరు అందించే పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక వెయ్యి 470 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో 115 కోట్లతో 23 చెక్ డ్యామ్లు మంజూరై, పనులు పురోగతిలో ఉన్నాయని, సర్పన్పల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు 3 కోట్ల 60 లక్షలు మంజూరుకై పరిపాలన ఆమోదం కోసం సమర్పించామని స్పీకర్ తెలిపారు.

వికారాబాద్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నాం. మోమిన్ పేట్ మండలం ఎన్కతలలో 45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాలో మొత్తం 1, 909 సూక్ష్మ, చిన్న, మధ్యస్థ, మెగా పరిశ్రమలు 2 వేల 319 కోట్ల పెట్టుబడులతో స్థాపించబడి 7 వేల 639 మందికి ఉపాధి కల్పించబడుతుంది అని తెలిపారు.

2025%-%26 వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీశాఖ ద్వారా ఇప్పటివరకు 30 లక్షల మొక్కలు నాటారని, 2 కోట్ల రూపాయలతో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సందర్శకుల సౌకర్యార్థం నాలుగు కాటేజీలతో పాటు నైట్ క్యాంపింగ్, జంగిల్ సఫారీ వసతులు అనంతగిరి లో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. పర్యాటక అభివృద్ధి కోసం జిల్లా పరిధిలో 10 కోట్ల రూపాయల నిధులతో అనంతగిరి, కోట్ పల్లి, గొట్లపల్లి అంతారం , బొంరాస్ పేట్, జాఫర్పల్లిలో అయిదు పట్టణ ఉద్యానవనాలు మంజూరయ్యాయని, అనంతగిరి స్వదేశీ దర్శన్ పథకంలో భాగంగా అనంతగిరి, కోట్ పల్లి ప్రాజెక్టు, సర్పన్ పల్లి, బుగ్గ రామేశ్వరంలను 110 కోట్ల రూపాయలతో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అనంతగిరి గుట్టను వెయ్యి కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్టు ద్వారా రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. జిల్లాలో రోడ్ల అభివృద్ధి, వంతెనలు, భవనాలు వంటి 48 పనులకు 2 వేల 91 కోట్లు మంజూరయ్యాయని ప్రస్తుతం ఈ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, అదేవిధంగా వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం 235 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, ఈ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా బిటి రోడ్లు, ఆరోగ్య కేంద్రాలు, సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి మొత్తం 1,475 పనులు మంజూరు చేయగా, ఇప్పటివరకు 997 పనులు పూర్తయ్యాయని వీటికి మొత్తం 144 కోట్ల 37 లక్షల రూపాయల వ్యయం కాగా, మిగిలిన పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొడంగల్ ఏరియా దేవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేస్తున్నారని కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరానికి గాను 150 కోట్లు మంజూరు కాగా 713 పనులకు గాను 142 కోట్ల పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.

జిల్లా వ్యాప్తంగా 'నేను సైతం' ద్వారా 7 వేల 327 సిసి టివిలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందని, జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ వారిగా ఏర్పాటు చేయడము జరిగిందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి (గ్రూప్- 1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చిందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు సభాపతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ ఉత్సవాలలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్టీవో వాసు చంద్ర, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు శ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**



పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, అమరధామం యందు నిర్మహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ,వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ...దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.లక్షలాది మంది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన నాడు అభివృద్ధి వైపుగా అడుగులు పెట్టించిన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో గాంధీజీ గారు కలలుకన్న గ్రామ స్వరాజ్య నిర్మాణ ధ్యేయంగా ముందుకెళ్లామని పిలుపునిచ్చారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్

**నీలగిరి వార్త ఆగస్టు 15 హైదరాబాద్**



బుర్ర దేవేందర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమే నిరుపేదలకు అండగా నిలిచిందని నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ ప్రజలకు ఆయన స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్ రావు, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు %c% మార్కెట్ కమిటీ డైరెక్టర్ భోగం కమల, మండల సమన్వయ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి పాడి కల్పనా ప్రతాప్ రెడ్డి,పర్వెం మల్లారెడ్డి,పెద్దబోయిన రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి దుప్పటి సాధనరాం, సీనియర్ నాయకులు దుప్పటి ఐలయ్య, నాగరాని కుమారస్వామి,వంశీ రాజయ్య,రాజు,అరి సంఘం సభ్యులు సంజీవరావు,కూర్ల రవి,బాపూరావు,రాజేశ్వర్ రావు,కాకి భద్రయ్య, లోకటి శ్రీనివాస్,మరియు తదితరులు పాల్గొన్నారు.